# దేవుడే తన స్వంత అనువాదకుడు

మా పరలోకపు తండ్రీ, మనుష్యులందరూ చేయగలిగిన లేదా చెప్పగలిగిన దానంతటి కంటెను నీ యొద్ద నుండి వచ్చిన ఒక్క మాటయే విలువైనది, ఎందుకనగా ప్రజలు నిన్ను చూడటానికి వేచియున్నారు. మరియు మేము నీకు కృతజ్ఞతలు చెల్లించుచున్నాము ఎందుకనగా ఎవరైతే ఎదురుచూస్తున్నారో, వారు ఏదో సంభవించుట కొరకు ఎదురుచూస్తున్నారు. మరియు ప్రజలు ఒకదాని కొరకు దాహం కలిగియున్నప్పుడు, కరడు కరడును పిలుస్తుండగా, ఆ పిలుపుకు ప్రతిస్పందించడానికి ఒక కరడు ఉండవలసియున్నది. అందుకే ఈ రాత్రి మేమిక్కడ ఉన్నాము, ఎందుకనగా నీవు రోగులను స్వస్థపరుస్తావని, నశించువారిని రక్షిస్తావని, మరియు నీ వాక్యమును ప్రత్యక్షపరుస్తావని నమ్ముచూ నీ దయ కొరకును మరియు ఆశీర్వాదముల కొరకును, నిన్ను వేడుకొనుటకు మమ్మల్ని సమకూర్చవలెనని, ప్రజలలోను మరియు ఈ సేవకుల హృదయాలలోను ఉన్నది.

2 పరలోకపు తండ్రీ, ప్రతీ రాత్రి మేము దీనంగా నీ కొరకు కనిపెట్టుచుండగా, దీనిని నీవు మాకు అనుగ్రహించాలని, మేము ప్రార్థించుచున్నాము. పరిశుద్ధాత్మయొక్క ఒక——ఒక కుమ్మరింపు జరుగును గాక, మరియు ప్రతియొక్కరూ దేవుడు తప్ప ఇక వారి చుట్టూ ఉన్న ప్రతిదాని విషయంలో అంధులౌదురుగాక. దేవుని కొరకు దప్పిగొనుచు, ప్రజలలో ఒక గొప్ప ఆర్తనాదము ఉండును గాక, ఎంతగా అంటే ఇక్కడ ఈ దేశమంతటా ఒక ఉజ్జీవము వచ్చి మరియు ప్రతీ సంఘము ప్రజలతో నిండిపోవును గాక, పాపులు కనికరము కొరకు దేవుని వేడుకొందురు గాక, మరియు——మరియు పరిశుద్ధాత్మ రోగులను స్వస్థపరుస్తూ, కుంటివారిని నడచునట్లు చేయుచూ, మరియు మృతులను లేపుచూ, మరియు నీ వాక్యములో వాగ్దానము చేయబడిన ఈ కార్యములను అనుగ్రహించును గాక.

3 ప్రభువైన యేసూ, రమ్ము, మరియు నీ వాగ్దానాన్ని నెరవేర్చుము. ఈ రాత్రి మాయొద్దకు రమ్ము. నీవు నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నావనియు, నీ వాగ్దానములు విఫలము కావనియు మేము నమ్ముచున్నాము. భూమ్యాకాశములు గతించును గాని నీ మాటలు గతించవు. మాకు గ్రహింపు కలుగును గాక. పరిశుద్ధాత్మ వచ్చి మరియు బీడు భూములను చదును చేయును గాక. ఈ రాత్రి వేళలో దేవుని యొక్క ఆత్మ మరియు శక్తి పట్ల మా అవగాహన తెరవబడును గాక, తద్వారా ఆయన తన వాగ్దాన వాక్యములను మా ద్వారా ప్రత్యక్షపరచును గాక. యేసు నామమున అడుగుచున్నాము. ఆమేన్.

4 ఇప్పుడు, ఈ రాత్రి, పాఠ్యభాగమును గమనిస్తున్నవారు, మనము బైబిలు గ్రంథములో రెండవ పేతురు పత్రికను తెరచి, మరియు కేవలం కొన్ని నిముషాలు లేఖనముపై మాట్లాడుట కొరకు, 15వ వచనము నుండి ప్రారంభించుదాము.

*నేను మృతి పొందిన తర్వాత కూడా మీరు నిత్యము వీటిని జ్ఞాపకము చేసుకొనునట్లు జాగ్రత్త చేతును.*

*ఏలయనగా చమత్కారంగా కల్పించిన కథలను, అనుసరించి, మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క శక్తిని ఆయన రాకడను మేము మీకు తెలుపలేదు కానీ ఆయన మహాత్మ్యము మేము కన్నులారా చూసినవారమై తెలిపితిమి.*

5 నేను దానిని ప్రేమిస్తున్నాను, "కన్నులారా చూసినవారము." ఏదో ఒక కల్పిత కథ కాదు. మేము మాట్లాడుచున్నదానికి మేము సాక్షులమైయున్నాము.

*తండ్రి అయిన దేవుని వలన ఆయన ఘనతా మహిమ పొందెను, మరియు ఒక శబ్దము మహా దివ్య మహిమ నుండి ఆయన వద్దకు వచ్చెను, ఈయన నా ప్రియ కుమారుడు, ఈయనయందు నేను ఆనందించుచున్నాను.*

*మేము ఆ పరిశుద్ధ పర్వతము మీద, ఆయనతో కూడా ఉండినవారమై ఆ శబ్దము ఆకాశము నుండి రాగా వింటిమి.*

*మరియు ఇంత కంటే స్థిరమైన ప్రవచన వాక్యము మనకున్నది; దానియందు మీరు లక్ష్యముంచిన యెడల మీకు మేలు, తెల్లవారే వేకువచుక్క మీ హృదయములలో ఉదయించువరకు...ఆ వాక్యము చీకటి గల చోటున వెలిగించు దీపమైనట్టున్నది:*

*ఒకడు తన స్వంత అనువాదమును చెప్పుటవలన లేఖనములలో ఏ ప్రవచనమును పుట్టదని, మొదట గ్రహించుకొనవలెను.*

*ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్చను బట్టి కలుగలేదు: కానీ దేవునియొక్క పరిశుద్ధ మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపించబడినవారై పలికిరి.*

6 చదవబడిన ఆయన వాక్యమునకు ప్రభువు తన దీవెనలను జతచేయును గాక. ఇప్పుడు, ఒక పాఠ్యాంశముగా నేను దీనిని తీసుకొనబోవుచున్నాను: దేవుడే తన *స్వంత అనువాదకుడు.*

7 ఒక గందరగోళపు దినములో మనము జీవిస్తున్నాము. స్త్రీలు మరియు పురుషులు ఏమి చేయాలో ఎరుగకయున్న దినములలో మనము జీవిస్తున్నాము. ప్రతీది, అది ఒక కలవరపాటులో ఉన్నట్లున్నది. ప్రతీది, చూడటానికి ఎన్నో భిన్నమైన మార్గాలు ఉన్నట్లు కనిపిస్తున్నది. అలా చేసేవాడు, సాతానుడే.

8 ఇప్పుడు, ఆయన వారికి తీర్పు తీర్చడానికి, ఏదైనా ప్రామాణికము ఉంటే తప్ప, దేవుడు ఒక జనమునకు న్యాయంగా తీర్పు తీర్చలేడు. మరియు ఆయన మనుష్యులందరికీ యేసుక్రీస్తు ద్వారా తీర్పు తీరుస్తాడని బైబిలు గ్రంథము చెప్పుచున్నది, మరియు యేసుక్రీస్తు వాక్యమైయున్నాడు. యోహాను సువార్త, 1వ అధ్యాయంలో, ఇలా చెప్పబడినది:

*ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, మరియు ఆ వాక్యము దేవుడైయుండెను.*

*మరియు ఆ వాక్యము శరీరధారియై, మన మధ్య నివసించెను,...*

9 ఇప్పుడు, ఈనాడు మనము అయ్యున్నదంతా ఆయన గుణలక్షణముల యొక్క ప్రదర్శనయే. దేవునిలో...మొదట ఆయన దేవుడు కూడా కాదు, దేవుడు,

మనము కేవలం ఆయనను ఇట్లునవచ్చును "నిత్యుడు." ఆయన దేవునిగా లేడు, ఎందుకనగా దేవుడు అనే ఆ పదముకు (ఆంగ్ల పదముకు) "ఆరాధనకు పాత్రుడు" అని అర్థం మరియు ఆయనను ఆరాధించుటకు ఏదియు లేకుండెను. అందుచేత ఆయన నిత్యుడైయుండి, సర్వజ్ఞానమునకు ఆ——ఆ ప్రధానమైన ఊటయైయున్నాడు. మరియు ఈ సర్వజ్ఞానపు ఊటలో ఎలాంటి ఒక అణువుగాని, పరమాణువుగాని, లేదా ఇంకేమియు లేదు, వెలుగు ఎక్కడా లేదు, నక్షత్రాలు, చంద్రుడు, ఇంకేమియు లేవు. దేవుడు, మనము దేవుడని ఎరిగియున్న, నిత్యుడగు ఆ గొప్ప ఆత్మ (ఎన్నడూ ఆరంభించబడని, ఎన్నడూ అంతమవ్వని), ఆయన అక్కడ ఉన్నాడు. మరియు ఆయనలో గుణలక్షణములున్నవి: అది దేవుడవ్వాలనే గుణలక్షణము, పిదప ఒక తండ్రియైయుండాలనే గుణలక్షణము, ఒక కుమారుడైయుండాలనే గుణలక్షణము, ఒక రక్షకుడైయుండాలనే గుణలక్షణము, ఒక స్వస్థపరచువానిగా ఉండాలనే గుణలక్షణము. ఈ గుణలక్షణాలన్నీ ఆయనలో ఉండియున్నవి. మరియు ఇప్పుడు ఆయన...అప్పటినుండి తెలియజేయబడిన ఈ సంగతులన్నియు కేవలం ప్రత్యక్షపరచబడుచున్న ఆయన యొక్క గుణలక్షణాలైయున్నవి.

10 నా భావమేదనగా, *గుణలక్షణాలు*, అంటే ఆయన యొక్క "ఆలోచనలు." మరియు ఒక——ఒక *మాట* అనగా "ఒక వ్యక్తపరచబడిన ఆలోచనయే." మరియు పిదప అది ఆయన ఆలోచనలో ఉండెను. మరియు ఆయన, "కలుగును గాక," అని పలుకగా ఆ ప్రకారమాయెను. "కలుగును గాక," మరియు అట్లు కలిగెను.

11 మరియు ఇప్పుడు, గుర్తుంచుకోండి, క్రైస్తవులైన మీరు ఒక ప్రపంచమనేది లేకముందే ఆయన యొక్క తలంపుల్లో ఉండియున్నారు. మరియు మీరు ఆయన తలంపుల యొక్క కార్యరూపణయైయున్నారు. ఒక ప్రపంచమనేది ఉండక ముందే, ఆదిలో మీరు క్రీస్తులో, (ఆమేన్) దేవునిలో ఉండియున్నారు. పిదప, మీరు చూడండి, అది మిమ్మల్ని, ఆయన ప్రజలుగా చేస్తుంది. మరియు పూర్తి విషయమేదనగా, స్వయంగా దేవుడే, తాను తాకబడుటకు, చూడబడుటకు, స్పృశించబడుటకు మరియు——మరియు అట్లు చేయబడుటకు తననుతాను కార్యరూపము దాల్చుకొనుటయైయున్నది. మరియు దేవుడంటే అదే, సమస్తము ఆయనేయైయున్నాడు.

12 తర్వాత ప్రజలు ఇట్లంటారు, "ఆ అనువాదము..." ఈ మధ్యనే ఒక కూటములో నేను మాట్లాడుచుండగా, ఒక వ్యక్తి నాతో చెప్పాడు, అతను ఇట్లన్నాడు, "సహోదరుడా బ్రెన్హామ్, నీవు తప్పుడు అనువాదమును కలిగియున్నావు. నీవు దానికి సరైన అనువాదము ఇవ్వలేదు."

13 ఇప్పుడు, మనం వింటుంటాము...వారు మెథడిస్టువారి యొద్దకు వెళ్ళి, మరియు వారు ఇట్లంటారు "ఆ బాప్టిస్టువారు సరిగ్గా అనువదించరు." బాప్టిస్టువారు ఇట్లంటారు, "పెంతెకొస్తువారు సరిగ్గా అనువదించరు." పెంతెకొస్తువారేమో "ఆ——ఆ ఏకత్వంవారు సరిగ్గా అనువదించరు" అని అంటారు. ఆ ఏకత్వంవారు ఇట్లు చెప్తారు, "అసెంబ్లీవారు సరిగ్గా అనువదించరు." మరియు ప్రతీ ఒక్కరూ వేరొకరు సరిగ్గా అనువదించరని అంటారు.

14 దేవుడే తన స్వంత అనువాదకుడు! ఆయనకు అనువాదము చెప్పుటకు ఎవ్వరూ ఆయనకు అవసరం లేదు. ఆయనకు ఆయనే అనువాదము

చేసుకుంటాడు. దేవుడిని అనువదించగల మానవుడు ఎవరు? దేవుడే తన స్వంత అనువాదకుడు.

15 ఇప్పుడు, ఇక్కడ పేతురు మాట్లాడుచున్నాడు, ఆదిలో దేవుడు, "వెలుగు కలుగును గాక" అని పలికినప్పుడు, వెలుగు కలిగెనని మనం కనుగొంటాము, దానికి అనువాదము అదేయైయున్నది. దేవుడు ఏదైనా చెప్పగా అది కార్యరూపము దాల్చినప్పుడు, అప్పుడు ఆయన వాక్యము సత్యమనుటకు అదియే దేవుని యొక్క అనువాదమైయున్నది. చూశారా? ఆయన, "వెలుగు కలుగును గాక," అని పలికినప్పుడు అసలు వెలుగు అనేదే లేనప్పుడు మొదటిగా అది ఆయన యొక్క ఆలోచనలో ఉండియున్నది. ఆయన, "వెలుగు కలుగును గాక," అని పలికినప్పుడు వెలుగు ఆకాశమందు ఉద్భవించినది, అదియే దానికి అనువాదము. ఎవ్వరూ దానిని అనువదించనక్కర్లేదు, ఏలయనగా దేవుడు అట్లు పలికెను మరియు అది అట్లు కలిగెను. దేవుడు పలుకగా మరి అది ప్రత్యక్షపరచబడినప్పుడు, అదే ఆయన వాక్యము యొక్క అనువాదమైయున్నది. మనుష్యులు దానిని ఎందుకు చూడలేకపోవుచున్నారు? ప్రజలు దానిని ఎందుకు చూడటంలేదు?

16 దేవుడు ఒక వాగ్దానమును చేసి మరియు దేవుడు చెప్పినప్పుడు... ఆ——ఆ ఆదిలో, ఆదికాండములో, అది ఆరంభము నుండి అంతము వరకు వచ్చుచుండగా ప్రతీ కాలానికి ఆయన తన వాక్యమును కేటాయించాడు. మరియు ఈ కాలములన్నిటిలో, సంఘ ప్రపంచము, ఈ కార్యములన్నిటినీ, ఆచారాలతో మరియు మొదలగువాటితో కలగలుపు చేసినది, మరియు పాత మరియు క్రొత్త నిబంధనలలో, దేవుడు ఎల్లప్పుడూ, తన ప్రవక్తలను రంగము మీదికి పంపించాడు! మరియు ప్రభువుయొక్క వాక్యము ప్రవక్తల వద్దకు వచ్చును. మరియు అది దానినెలా చేస్తుంది? అది దేవునియొక్క వాక్యమును ప్రత్యక్షపరుస్తుంది. అది తప్పా లేదా ఒప్పా అనునది, దేవుని యొక్క కార్యరూపణయే చెబుతుంది. ఎవ్వరూ దానిని అనువదించనక్కర్లేదు, ఆ వాక్యము దానికదే అనువాదమునిస్తుంది. దేవుడు దానిని వాగ్దానము చేసాడు మరియు అది అట్లే జరుగుతుంది!

17 దాని గూర్చి ఇంకేదైనా చెప్పడం వలన ఏమి ప్రయోజనం? (దేవుడు ఒక వాగ్దానము చేసి మరియు దేవుడు దానిని నెరవేర్చినప్పుడు) ఆ అనువాదము తప్పు అని చెప్పుటకు ప్రయత్నించగల పాపియైన మానవుడు ఎవడు? అది దేవుడు తానే తన స్వంత అనువాదమును, అనువదించుటయైయున్నది. ఎవరైనా ఆయనకు అనువాదము చెప్పవలసిన అవసరం ఆయనకు లేదు, ఆయన చేస్తానని వాగ్దానము చేసిన దానిని ప్రత్యక్షపరచుట ద్వారా ఆయన తనను తాను అనువదించుకుంటాడు.

18 ఓ, సంఘము కేవలం దానిని గ్రహించి మరియు ప్రతీ కాలమునకు కేటాయించబడిన వాగ్దానములను చూడగలిగితే చాలు! ఇతర కాలములన్నిటిలో, దేవుడు రంగము మీదకి పంపించాడు (ఈ ఏడు సంఘ కాలములలో కూడా పంపించాడు) మరియు తాను చేస్తానని వాగ్దానము చేసిన ప్రతీ దానిని ప్రత్యక్షపరచాడు. ప్రతీది, ఒక్క కార్యము కూడా నెరవేర్చబడకుండా విడచిపెట్టబడలేదు. ఖచ్చితంగా! ఆయన దేనిని చేస్తానని చెప్పాడో, ఆయన దానిని చేసాడు.

19 ఎందుకనగా దేవుడు, ఆ వెనుక యెషయా లో చెప్పినప్పుడు, ఆయన ఇట్లు చెప్పెను, "ఒక కన్యక గర్భవతియగును," మరియు ఆమె గర్భవతి అయినది. ఇప్పుడు, దానిని ఎవరు——ఎవరు అనువదించగలరు? దేవుడే దానిని అనువదించాడు. ఆయన ఇట్లన్నాడు, "ఒక కన్యక గర్భవతియగును," మరి ఆమె గర్భము ధరించినది. ఇప్పుడు, మీరు...చేయలేరు...దాని గురించి ఏమియు చెప్పబడజాలదు, ఎందుకనగా ఆమె గర్భవతియగును అని దేవుడు చెప్పాడు మరియు ఆమె గర్భవతి అయినది. అయితే అప్పుడు సంఘము దానిని చూచుటకు ఎంతో గ్రుడ్డిదైనది. చూడండి, దాని గూర్చి వారు తమ స్వంత అవగాహనను కలిగియున్నారు. వారు ఎదురుచూస్తున్నదానికి అది చాలా——చాలా భిన్నముగా ఉన్నది.

20 పేతురు ఇక్కడ దానిని ప్రస్తావించుచున్నాడు, అతడు ఇలా అన్నాడు, "దేవుడు క్రీస్తును తన వాక్యము ద్వారా ప్రత్యక్షపరచాడు, ఆయన ఇట్లన్నాడు, 'ఈయన నా ప్రియ కుమారుడు.'" ఈ విశ్వాసులు అక్కడ నిలబడియున్నారు. మరియు క్రీస్తు దేవుని యొక్క ప్రత్యక్షతయైయున్నాడు. ఆయన ఎల్లప్పుడూ క్రీస్తును తన వాక్యము ద్వారా ప్రత్యక్షపరుస్తాడు, ఎందుకనగా క్రీస్తు వాక్యమైయున్నాడు. ఆయన ఎల్లప్పుడూ ప్రత్యక్షపరుస్తాడు.

21 ఆయన చెప్పినప్పుడు...నోవహు దినములలో, క్రీస్తు నోవహులో ఉన్నాడు. మీరు దానిని నమ్ముతున్నారా? నోవహు ఇలా చెప్పాడు, "వర్షం కురువబోతుంది. వర్షము కురిసి, భూమి నాశనము చేయబడుతుంది." వర్షం పడినది. దానికి ఎటువంటి అనువాదము అవసరమైయ్యుండలేదు. వర్షం కురిసినది ఎందుకనగా, నోవహులో ఉన్న దేవుడు, ఇలా చెప్పాడు, "వర్షం కురువనైయున్నది." అతడొక ప్రవక్త, మరియు దానికి సాక్ష్యమేదనగా అతడు ఏమి చెప్పాడో అది జరిగినది. కావున వారు దానిని అనువదించవలసిన అవసరము లేదు.

22 అక్కడున్న వారిలో, కొందరు, ఇట్లు అనియుండవచ్చును, "ఈ మనుష్యుడు తాను ఏమి మాట్లాడుచున్నాడో తాను ఎరుగడు."

23 అయితే దేవుడు ఎల్లప్పుడూ దీనిని వాగ్దానము చేసాడు, "మీలో ఒక ఆత్మసంబంధియైనను, లేదా ప్రవక్తయైనను ఉండి, మరియు అతడు చెప్పినది నెరవేరినయెడల, అప్పుడు దానిని వినండి." అది సత్యము గనుక, అది ఒప్పైయున్నది. అది వాక్యానుసారముగా ఉండవలసియున్నది. మరియు నోవహు వాక్యానుసారముగా ఉన్నాడు. వర్షం కురువబోతుందని అతడు ప్రవచించినప్పుడు, అలాగే వర్షం కురిసినది. దానికి ఎటువంటి అనువాదము అవసరమైయ్యుండలేదు, ఎందుకనగా అది ఆ విధంగానే జరిగినది.

24 యెషయా ఇట్లు చెప్పెను, "కన్యక గర్భవతియగును," మరియు ఆమె గర్భము ధరించినది. ఇప్పుడు, అది ఎంతో అసాధారణమైన విషయం. ఏలయనగా, చూడండి, అది ఈ కన్యక గర్భము ధరించడానికి కొన్ని వందల సంవత్సరాల క్రితం విషయమైయున్నది.

25 అది ఎంత అసాధారణమైన విషయమంటే యోసేపు అను పేరుగల ఒక మంచి వ్యక్తియైన, ఆమె భర్త, "ఒక నీతిమంతుడైయ్యుండి ఆమెను అవమానపరచాలని తలంచలేదు..." ఆ దినములలో ఆ మంచి వ్యక్తియైన

యోసేపు, మరియకు ప్రధానము, నిశ్చితార్థం చేయబడినప్పుడు అది అతనికి ఎట్లుండవచ్చునో గదా.

26 ఆమె ప్రధానము చేయబడినది. ఆ దినములలో, దానిని విరమించుకోవడం, వ్యభిచారముతో సమానమైనది. మరియు, అవును, యోసేపుకు, మరియ తనను అడ్డం పెట్టుకొనుటకు లేదా ఆమె తప్పుకు, అతణ్ణి ఒక కవచంగా చేయుటకు ప్రయత్నిస్తుందని అనిపించినది, ఎందుకనగా ఇక్కడ ప్రధానము మాత్రమే చేయబడినదై, పెండ్లి కాకుండానే, ఆమె తల్లియగుచున్నట్లు కనుగొనబడినది. అటువంటి ఒక వంచనకు, రాళ్ళతో కొట్టిబడి చంపబడతారు; ధర్మశాస్త్రము ప్రకారంగా, అలా చంపబడవలసియున్నది.

27 మరియు, ఆమె భర్తయైన యోసేపు, ఒక నీతిమంతుడు, ఎంతో నీతిమంతుడైన వ్యక్తి. అతడు దేవుని నమ్మాడు. మరియు ఆ అందమైన విశాల నేత్రములతో, ఆమె అతని వైపు చూసి, ఇట్లు చెప్పినది, "యోసేపూ, ప్రధాన దూతయైన గాబ్రియేలు నన్ను దర్శించి పురుషుని ఎరుగకయే నేను, గర్భము ధరిస్తానని నాతో చెప్పాడు."

28 అప్పుడు, యోసేపు కేవలం ఆ వెనుకటి లేఖనాలను చూసినట్లయితే, ఆమెకు అట్లు జరుగుతుందని ప్రవక్తయే చెప్పియున్నాడు! అది కేవలం దేవుడు తన స్వంత వాక్యమును అనువదించుకొనుటయై యున్నది! చూశారా? అయితే అది ఎంతో అసాధారణంగా ఉన్నది.

29 ఏ కాలములోనైనా విషయము అదే. దేవుని వాక్యం ప్రజలకు వింతగా ఉంటుంది; అది ఎంతో అసాధారణంగా ఉంటుంది. దేవుడు ఎల్లప్పుడూ అసాధారణమైనవాటిని చేస్తాడు. దేవుడు ఎక్కడున్నా అది అసాధారణంగా ఉంటుంది. అది లోక పద్ధతులకు వ్యతిరేకంగా ఉంటుంది, ఎందుకనగా అవి ఎలా ఉండవలెనని వారు అనుకుంటారో ఆ విధంగా వారు విషయాలను కలిగియున్నారు. అయితే దేవుడు వచ్చి మరియు అసాధారణమైనవాటిని చేస్తాడు.

30 "ఈ కన్యక ఎలా గర్భము ధరించగలదు?" అతడు యధార్థవంతుడైయుండి, దాని విషయమై దేవునియొద్ద కనిపెట్టాడు.

31 మరియు అప్పుడు దేవుడు ఒక స్వప్నమందు అతనితో మాట్లాడి, ఇట్లు చెప్పెను, "దావీదు కుమారుడవైన యోసేపూ, నీ భార్యయైన మరియను, చేర్చుకొనుటకు భయపడకుము, ఏలయనగా ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మవలన కలిగినది. దేవుని శక్తి ఆమెను కమ్మెను. దీనిని కలుగజేసినది అదేయైయున్నది."

32 అక్కడ దేవుడు యోసేపుతో ఏ విధంగా వ్యవహరించాడో మీరు ఎప్పుడైనా గమనించారా? రెండవ విధానములో, ఒక కల ద్వారా వ్యవహరించాడు. ఇప్పుడు, కలలు ఉన్నవని మనకు తెలుసు, మనము కలలను నమ్ముతాము. నేను కలలను నమ్ముతాను. అట్లున్నది-‐-దేవుడు ఎల్లప్పుడూ ప్రజలతో కలల ద్వారా వ్యవహరించాడు. అయితే కల అనేది రెండవ విధానమైయున్నది, చూడండి, అది అనువదించబడనంత వరకు అది తప్పో లేదా ఒప్పో అయ్యుండవచ్చును. అయితే అతనికి ఎటువంటి అనువాదము అవసరము లేదు. యోసేపుతో నేరుగా మాట్లాడుచున్నది స్వయంగా దేవుడే, ఎందుకనగా ఆ దినములలో

అనువదించుటకు దేశములో ప్రవక్త లేడు. వారు నాలుగు వందల సంవత్సరాలుగా ఒక ప్రవక్తను కలిగిలేరు. కావున తదుపరి శ్రేష్ఠమైన విషయమేదనగా, దేవుడు, తన స్వంత కుమారుని సంక్షేమమును గూర్చి శ్రద్ధవహించినవాడై, ఎటువంటి అనువాదము లేకుండా యోసేపుతో నేరుగా ఒక కల ద్వారా మాట్లాడెను. ఆయన ఇట్లు చెప్పెను, "ఆ స్త్రీ నిజమే చెప్పుచున్నది. ఆమెలో గర్భము ధరించబడిన ఆ పరిశుద్ధ కార్యము దేవుని కుమారుడైయున్నాడు." ఎటువంటి అనువాదము అవసరము లేదు.

33 నిజాయితీగల, యథార్థమైన హృదయాలకు దేవుడే స్వయంగా అనువాదము చేస్తాడు. మర్మయుక్తమైన ఆ——ఆ కార్యమును చూస్తున్నటువంటి స్త్రీ పురుషులు, మీరు గనుక నిజాయితీగా మరియు యథార్థంగా ఉండి మరియు నమ్మినయెడల, దానిని మీకు అనువదించుటకు దేవుడు ఒక మార్గమును కలిగియున్నాడు. మొదటిగా, అది ఒక వాగ్దానమో కాదో కనుగొనండి. యోసేపు కేవలం వెనుకకు వెళ్ళి ఆ ఆచారముల నుండి దూరమై మరియు తిరిగి బైబిలు వద్దకు వెళ్ళి, మరియు ఆమెకు అట్లు జరుగుతుందని, యెషయా చెప్పాడని కనుగొన్నయెడల బాగుండేది.

34 మరియు పలుకబడినటువంటి ఆ కార్యములు, మరియు ఆయన జన్మ, మరియు దాని గూర్చి అంతయు లేఖనముల ద్వారా పలుకబడినది, "పరిశుద్ధ ప్రవక్తల ద్వారా," అని పేతురు చెప్పినట్లైయున్నది. దానికి ఎటువంటి స్వంత అనువాదమును ఇవ్వడానికి ఏ వ్యక్తికీ అర్హత లేదు. దేవుడు ఏమి జరుగుతుందని చెప్పాడో అది సరిగ్గా అట్లే ఉన్నది. ఆయన ఆ దినమునకు వాగ్దానం చేయబడిన దేవుని వాక్యము యొక్క కార్యరూపణయైయున్నాడు. దేవుడు దానిని చెప్పాడు, కావున అది అక్కడ ఉన్నది. అది దానిని స్థిరపరచినది.

35 యేసు చెప్పెను...ఆయన భూమి మీద ఉన్నప్పుడు, ఆయన పరిచర్యను వారు గ్రహించలేనప్పుడు, అది ఎంతో గొప్పగా, (వారు గ్రహించలేదు), చాలా అద్భుతంగా, లేదా, ఎంతో అసాధారణంగా ఉన్నది. వారు ఆయనను అర్థం చేసుకొనలేకపోయారు. ఆయన ఇట్లు చెప్పెను, "లేఖనములు పరిశోధించుడి!" (నేను దానిలో అంత గట్టిగా మాట్లాడుటవలన, మీరు చెవిటివారగునట్లు చేయడంలేదని నేను ఆశిస్తున్నాను.) "లేఖనాలను పరిశోధించుడి, ఏలయనగా వాటియందు నిత్యజీవము కలదని మీరు తలంచుచున్నారు, మరియు అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి." చూశారా? "నేను ఎవరన్నది మీకు చెప్పేది అవేయైయున్నవి."

36 చూడండి, దేవుడు వాక్యమును కేటాయించాడు. ఆ దినమున దేవుడు ప్రత్యక్షతపరచబడవలసియున్నది, (ఇమ్మానుయేలు) దేవుడు మనతో ఉన్నాడు, "ఆశ్చర్యకరుడు, ఆలోచన కర్త, సమాధాన కర్తయగు అధిపతి, బలవంతుడగు దేవుడు, నిత్యుడగు తండ్రియని, ఆయనకు పేరు పెట్టబడును. మరియు ఇమ్మానుయేలు అని ఆయనకు పేరు పెట్టబడును, అనగా 'దేవుడు మనతో ఉన్నాడు.'" దేవుడు దావీదులో ఉండెను. దేవుడు మోషేలో ఉండెను. దేవుడు...అది దేవుడు ఆ మార్గమంతటిలో, తనను తాను ఆ కాలమునకు ప్రత్యక్షపరచుకొనుటయై యున్నది. అయితే ఈ కాలములో, "కన్యక

గర్భవతియగును మరియు ఆమె ఒక కుమారుని కనును, మరియు ఆయన దేవుడు మనతో ఉండుటయై ఉండును."

37 అందుచేతనే, ఆయన తనను తాను దేవునిగా చేసుకొనుచున్నాడని, మరియు విశ్రాంతి దినమును మీరుచున్నాడని వారు ఆయనను సిలువ వేసారు. ఆయన——ఆయన విశ్రాంతి దినమునకు దేవుడైయున్నాడు, మరియు ఆయన దేవుడైయున్నాడు. మరియు ఆయన కేవలం ఒక సాధారణమైన వ్యక్తియో లేక ఒక సాధారణమైన ప్రవక్తయో కాదు (అయిననూ ఆయన ఒక సాధారణమైన వ్యక్తి మరియు ప్రవక్తయైయున్నాడు), అయితే ఆయన దైవ-ప్రవక్తయైయున్నాడు. మరియు ఆయన ఏమి చేస్తాడని దేవుడు చెప్పాడో, ఖచ్చితంగా ఆయన దాని యొక్క నెరవేర్పైయున్నాడు. ఇట్లన్నాడు, "నాలో పాపమున్నదని మీలో ఎవరు ఖండించగలరు? లేఖనాలను పరిశోధించండి! వాటియందు నిత్యజీవము కలదని మీరు తలంచుచున్నారు, మరియు అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నాయి." అయితే వారి ఆచారములతో, వారు వేరొక కాలము యొక్క మిరుమిట్లుగొలిపే వెలుగులో జీవించుచున్నారు.

38 కొన్ని వారాల క్రితం నేను బోధించుచున్నట్లు, "*ఒక మిరుమిట్లుగొలిపే వెలుగులో జీవించడం.*" ఒక మిరుమిట్లుగొలిపే వెలుగు "ఒక ఎండమావియైయున్నది," అది సూర్యుడు తనను తాను ప్రతిబింబించుకోవడమై యున్నది, మరది అబద్ధమైనది. మరియు వేరే కాలము యొక్క మిరుమిట్లుగొలిపే ఏ వెలుగైనా ఒక అబద్ధపు ప్రతిబింబమైయున్నది. ప్రజలు ఎల్లప్పుడూ కొన్ని సంవత్సరాల క్రితం జరిగినదానిలో నడుస్తున్నారు. లూథరనువారు లూథరన్ యొక్క మిరుమిట్లుగొలిపే వెలుగులో నడుస్తున్నారు. లూథర్ యొక్క సూర్యకాంతి అతని దినములో బాగానే ఉన్నది; వెస్లీది అతని దినములో బాగానే ఉన్నది; పెంతెకొస్తుది దాని దినములో బాగానే ఉన్నది. మనము నిచ్చెన పైకి ఎక్కుచున్నాము, మనము మరొక కాలములో జీవిస్తున్నాము! మనము, ముందుకే సాగిపోవుచున్నాము, మనము వెనుకకు చూస్తూ ఉండలేము.

39 మనము కార్యకలాపాలలో స్థిరపడినప్పుడు, మనము సాధించామని అనుకుంటాము, మన ఆచారములతో మనము చుట్టుకుంటాము; మరియు ఆ దినమునకు అది సరిపోయినది, కానీ మనము ముందుకు కొనసాగిపోవుచున్నాము! లేఖనాలను పరిశోధించి మరియు ఈ దినమునకు ఏమి వాగ్దానము చేయబడినదో చూడండి, అప్పుడు మనము ఎక్కడ ఉన్నామో మనకు తెలుస్తుంది, అప్పుడు మనము ఎక్కడ నిలబడ్డామో మనము చెప్పగలము.

40 లూథరు; మీరు లేఖనములో పరిశోధించి మరియు ఆ——ఆ సార్డిస్ కాలమును చూడండి, ఖచ్చితంగా ఏమి వాగ్దానము చేయబడినదో మీరు చూడగలరు. ఎటువంటి స్వారీ చేయువాడు బయలువెళ్ళెనో చూడండి, సరిగ్గా అతణ్ణి ఎదుర్కొనుటకు, ఏమి వెళ్ళినదో చూడండి, "మానవుని యొక్క మేధస్సు," సంస్కరణయైయున్నది. వెస్లీని, మొదలగు వారిని గమనించండి. అది పెంతెకొస్తు కాలములోనికి, మరియు ఆ కాలముగుండా వచ్చుచుండగా, అది ఎలా ప్రయాణించినదో గమనించండి. లేఖనములను పరిశోధించి మరియు మనము ఎక్కడ ఉన్నామో చూడండి. ఆ కారణముచేతనే యేసు ఇట్లు చెప్పెను, "లేఖనములను పరిశోధించుడి!"

41 మనమెక్కడ ఉన్నామో చూడండి! సరిగ్గా ఇప్పుడు మనము దేవుని కుమారుని యొక్క రాకడ వద్ద ఉన్నామని నేను నమ్ముచున్నాను. ఆయన ఏ సమయములోనైనా ప్రత్యక్షమయ్యే ఆ—ఆ ఘడియ యొక్క కాలములోనే మనము జీవిస్తున్నామని నేను నమ్ముచున్నాను. మనము ఈ ప్రపంచ చరిత్ర యొక్క చివరి ఘడియలలో ఉన్నామని లేఖనములు వెల్లడిస్తున్నాయని, నేను నమ్ముచున్నాను. కార్యములు రూపుదాల్చుచుండగా నేను చూడగలుగుచున్నాను. ఈ సార్వత్రిక సంఘ సమైఖ్య, సంఘాలన్నిటిని దానిలోనికి అనగా మృగము యొక్క ముద్రలోనికి నడిపించడం చూస్తున్నాను. మరియు రోమా సామ్రాజ్యమును మరియు అది ఏమి చేస్తుందన్నది, మరి ఆ మిగతవాటన్నిటినీ చూస్తున్నాను. వెలుగును బయటకు నెట్టివేయుచు, సువార్తను మూసివేయుచు, వారు ఏకమగుటను చూస్తున్నాను. ప్రతిఒక్కరూ దానికి చెందియుండి మరియు దాని వెలుగులలో నడవవలసియున్నది లేనియెడల మీరు అసలు నడవలేరు. చూడండి, మనము అంత్య కాలములో ఉన్నాము. దేవుడిని హత్తుకొని మరియు ఆయన వాక్యమును నమ్మడం తప్ప మనకు ఇంకేమియు మిగిలిలేదు. వాక్యము ఎల్లప్పుడూ సత్యమైయున్నది.

42 లవొదికయ సంఘకాలము, వాటన్నిటిలో, క్రీస్తు సంఘమునకు వెలుపల ఉంచబడిన, ఒకే ఒక్క సంఘకాలము అదేయైయున్నది. ఆయన తలుపును తట్టుచు, వెలుపల ఉన్నాడు. ఏమి జరిగినది? ఈ సార్వత్రిక సంఘ సమైఖ్యయే ఆయనను వెలుపల ఉంచబోతుంది. ఆయన వెలుపల ఉంచబడతాడని బైబిలు చెప్పినది, మరియు ఆయన అట్లే ఉన్నాడు. అది దేనిని బయటకు నెట్టివేస్తుంది? వాక్యమును. మరియు ఆయన వాక్యమైయున్నాడు, ఆయన ఎప్పుడూ వాక్యమేయైయుండెను, మరియు ఇంకనూ ఈ రాత్రి ఆయన వాక్యమేయైయున్నాడు! ఆయన వాక్యమైయున్నాడు.

43 బైబిలు ఇట్లు చెప్పినది, "వాక్యము రెండంచులు-గల ఎటువంటి ఖడ్గము కంటెను, వాడియైనది మరియు శక్తివంతమైనది," హెబ్రీ పత్రిక, 4వ అధ్యాయము, "హృదయము యొక్క ఆలోచనలను మరియు తలంపులను వివేచిస్తుంది." వాక్యము అదేయైయుండెను! ఆ దినమున యేసు దానిని చెప్పినప్పుడు ఆయన ఎవరన్నది వారు ఎరిగియుండవలసి యున్నది.

44 ఆయన ఏమి చేసాడో గమనించండి. ఆయన సేవ యొక్క ప్రారంభములో, ఒక రోజు ఆయన అక్కడ నిలబడియున్నాడు. సీమోను, సీమోను పేతురు, అను పేరుగల ఒక వ్యక్తి, ఆయన దగ్గరకు వచ్చాడు. మరియు పేతురు ఆయన వైపు తిరిగి మరియు—మరియు ఆయనను చూసినప్పుడు, యేసు అతనితో ఇలా చెప్పాడు, "నీ పేరు సీమోను మరియు నీవు యోనా కుమారుడవు." (మోషే ఇట్లు చెప్పెనని అతడు ఎరిగియుండవచ్చును, "ప్రభువైన మీ దేవుడు నావంటి ఒక ప్రవక్తను పుట్టించును, మరియు మీరు ఆయన మాట వినవలెను.") మరియు తన జీవితంలో ఎన్నడూ ఇతణ్ణి చూడని ఒక వ్యక్తి ఇక్కడ ఉండి, ఇట్లన్నాడు, "నీ పేరు సీమోను మరియు నీవు యోనా కుమారుడవు." అంతే, వెంటనే అతనికి తెలిసిపోయినది ఆయన మరెవరో కాదు గాని...వందల సంవత్సరాలుగా వారికి ఒక ప్రవక్త లేడు, మరి ఇక్కడేమో తానెవరన్నది చెప్పుచు ఈ వ్యక్తి ఉన్నాడు. అతడు దానిని స్వీకరించగలుగుటలో ఎటువంటి ఆశ్చర్యము లేదు!

45 ఫిలిప్పు, ఆ సమయములో, వెళ్ళి మరియు——మరియు ఒక చెట్టు క్రింద నతనయేలును కనుగొని, అతణ్ణి యేసు వద్దకు తీసుకొని వచ్చాడు. యేసు ఇట్లన్నాడు “ఇదిగో ఇతడు ఇశ్రాయేలీయుడు ఇతనియందు ఏ దోషము లేదు.”

అతడు ఇట్లన్నాడు, “బోధకుడా, నన్ను నీవు ఎలా ఎరుగుదువు?”

46 ఆయన ఇలా చెప్పాడు, “ఫిలిప్పు నిన్ను పిలువకముందే, నీవు అంజూరపు చెట్టు క్రింద ఉన్నప్పుడే, నేను నిన్ను చూసితిని.”

47 అందుకతడు ఇట్లన్నాడు, “బోధకుడా, నీవు దేవుని కుమారుడవు! నీవు ఇశ్రాయేలు రాజువు.” అది ఏమిటని అతడు ఎరిగియున్నాడు? దానికి ఎటువంటి అనువాదము అవసరము లేదు, యెహోవా దానిని చెప్పియున్నాడు!

48 దానిని నమ్మనివారు అక్కడ నిలబడియున్నారు. వారు ఇట్లన్నారు, “ఈ వ్యక్తి బయెల్జెబూబు. తాను——తాను చేస్తున్నట్టి ఏదో ఒక విధమైన వంచనను అతడు కలిగియున్నాడు. అతడు——అతడు ఒక సోదె-చెప్పువాడు, లేదా అటువంటిదేదో అయ్యున్నాడు.”

49 యేసు వారివైపు చూసి, ఇట్లన్నాడు, “మనుష్యకుమారునికి విరోధముగా, మీరు అట్లు మాట్లాడుచున్నారు, దాని విషయమై మీకు పాపక్షమాపణ కలదు. అయితే అదే కార్యమును చేయుటకు పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు, దానికి విరోధముగా మాట్లాడితే, అందుకు మీకు, ఈ యుగమందైనను రాబోవు యుగమందైనను పాపక్షమాపణ లేదు.” మన దినమును గూర్చి, మనము చూడనైయున్న ఈ దినమును గూర్చి ఆయన ప్రవచిస్తున్నాడు. ఏలయనగా ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరం ఒక్కటే రీతిగా ఉన్నాడు.

గుర్తుంచుకోండి, మోషేలో ఉన్నది యేసుక్రీస్తే.

50 దావీదులో ఉన్నది యేసుక్రీస్తే. ఎప్పుడైతే దావీదు, కుమారుడైన... దావీదు ఒక తిరస్కరించబడిన రాజుగా, ఆ కొండ పైకి ఎక్కి, యెరూషలేము కొరకు ఏడ్చుచుండెనో, అది ఆయనలో ఉన్న క్రీస్తు తప్ప మరొకటి కాదు. ఎందుకనగా ఎనిమిది వందల సంవత్సరాల తర్వాత, దావీదు కుమారుడు ఒలీవ కొండపై కూర్చొని మరియు యెరూషలేము తట్టు చూసి ఏడ్చుచూ, ఇట్లన్నాడు, “యెరూషలేమా, యెరూషలేమా, కోడి తన పిల్లలను తన రెక్కల క్రింద ఏలాగు చేర్చుకొనునో ఆలాగే ఎన్నో మారులు నేను నిన్ను చేర్చుకొనవలెనని యుంటిని గాని, మీరొల్లకపోతిరి!”

51 యోసేపు చెరసాలలో ఉన్నప్పుడు, అది యేసే. అతడు దాదాపు ముప్పై వెండి నాణాలకు అమ్మబడినప్పుడు, అది యేసే. అతడు పోతీఫరు ఇంటిమీద విచారణకర్తగా చేయబడినప్పుడు, అది యేసే. అతడు ఫరో యొక్క కుడిపార్శ్వమున ఆసీనుడైనప్పుడూ అంతే. మరియు అతడు బయలుదేరినప్పుడు, ప్రతి ఒక్కరూ...ఆ బూర మ్రోగును, మరియు ప్రతీఒక్కరూ మోకరించాల్సివచ్చినప్పుడు, అది యేసే. యోసేపు ద్వారా——ద్వారా తప్ప ఏ మనుష్యుడు ఫరో ఎదుటకు రాలేడు; యేసు ద్వారా తప్ప, ఏ మనుష్యుడు దేవునియొద్దకు రాలేడు. ఛాయలలో మరియు సాదృశ్యాలలో పలుకబడి, ఆ ప్రవచింపబడిన వాక్యముయొక్క నెరవేర్పు, అది యేసేయైయుండెను.

52 యేసు ఇక్కడ భూమి మీద ఉన్నప్పుడు, ప్రవక్తలు చేసిన అదే కార్యమును ఆయన చేసాడు, అందుచేతనే ఆయన దేవుని వాక్యముయొక్క కార్యరూపణయని వారు ఎరిగియున్నారు. అది అనువదించబడనవసరం లేదు.

53 నతనయేలు దీనిని చూసినపుడు, అతడు సాగిలపడి, ఇట్లన్నాడు, "నీవు ఇశ్రాయేలు రాజువు, దేవుని కుమారుడువు, ఇశ్రాయేలు రాజువు. మేము నిన్ను ఎరిగియున్నాము, ఏ మనుషుడు దీనిని చేయలేడు."

54 నీకొదేము రాత్రివేళ వచ్చాడు, అదే విషయాన్ని పరిసయ్యులకు చెప్పాడు. అయితే, మీరు చూడండి, వారు దానిని అంగీకరించలేనంతగా వారు తమ సంఘ సమైఖ్యకు కట్టుబడిపోయారు. వారు చెప్పినదానిని అతడు వ్యక్తపరిచాడు, ఇట్లన్నాడు, "బోధకుడా, మేము..." ఎవరా "మేము"? వారి సంఘ సమైఖ్యయే! "నీవు దేవునియొద్ద నుండి వచ్చిన బోధకుడవని మేమెరుగుదుము, ఎందుకనగా దేవుడతనికి తోడైయుంటేనేగాని నీవు చేయుచున్న క్రియలను ఎవడును చేయలేడు." వారు దానిని గుర్తించారు, అది అదేనని వారు ఎరిగియున్నారు, కానీ వారు దానికి ఎంతగానో కట్టుబడిపోయారు.

55 మరియు దేవుడు, గత నలభై సంవత్సరాలుగా, పరిశుద్ధాత్మ బాప్తిస్మము ద్వారా ఈ దేశాన్ని కుదిపివేసాడు, మరి ఇంకనూ స్త్రీ పురుషులు దానికి వెలుపలే ఉన్నారు ఎందుకనగా వారు మరొక దినముయొక్క అబద్ధపు వెలుగులో జీవిస్తూ, అదే కార్యములో చిక్కుబడిపోయారు. విషయం ఏమిటి? ప్రతి ఒక్కరూ ఒక మెథడిస్టుగాను, బాప్టిస్టుగాను, ప్రెస్బిటేరియనుగాను, లూథరనుగాను, లేదా ఇంకేదో విధంగా ఉండగోరుచున్నారు. చూశారా, అదొక మోసపు వెలుగు.

56 వారు మోషే దినాలలోని మిరుమిట్లుగొలిపే కాంతిలో జీవిస్తున్నారు. ఆయన ఏమి చెప్పాడు? ఆయన...వారు ఇట్లన్నారు, "మేము మోషే శిష్యులము."

57 ఆయన ఇట్లన్నాడు, "మీరు మోషేను ఎరిగియున్నయెడల, మీరు నన్ను ఎరిగియుందురు. మోషే నా గురించి వ్రాసాడు!"

58 మీరు లూథరును ఎరిగియున్నట్లైతే, మీరు ఈ కాలమును ఎరిగియుందురు! మీరు మెథడిస్టుని ఎరిగియున్నట్లైతే, మీరు ఈ కాలమును ఎరిగియుందురు! ఏలయనగా క్రీస్తు ఈ కాలమును గూర్చి వ్రాసాడు! నెరవేర్చబడుచున్న ఆ మాటలు ఈ కాలములో నెరవేర్చబడవలసియున్నవి. దానిని ఎవరో అనువదించాల్సిన అవసరం లేదు, దేవుడే తన స్వంత అనువాదమును చేస్తాడు. దేవుడే స్వయంగా అనువదిస్తాడు, ఎందుకనగా ఆయన మాత్రమే దానిని అనువదించగలడు. దేవుని వాగ్దానములు ఎల్లప్పుడూ ఆయన చెప్పినదానిని నిరూపిస్తాయి, మరి అదే అనువాదమైయున్నది.

59 ఇప్పుడు, యేసు, (సమయాన్ని ఆదా చేయుటకు), యోహాను సువార్త, 14వ అధ్యాయం, 12వ వచనంలో, యేసు ఇట్లు చెప్పెను, "నేను చేయు క్రియలు, నా యందు విశ్వాసముంచువాడును చేయును." ఆయన దానిని చెప్పాడా? అది నిజమే. దానికి ఎటువంటి అనువాదము అవసరం లేదు. ఎవరైనా ఆ క్రియ చేసారంటే, అది దేవుడే. నిశ్చయంగా!

60 ఆయన అక్కడ ఇంకా ఇలా చెప్పాడు, "లోతు దినములలో జరిగినట్లే, మనుష్యకుమారుని రాకడలో జరుగును." యేసు దానిని చెప్పాడు. ఆయన దానిని

చెప్పాడా? నిశ్చయంగా, ఆయన దానిని చెప్పాడు! దానికి ఎటువంటి అనువాదము అవసరం లేదు.

వారు ఇట్లంటారు, "సరి, దాని భావము..."

61 ఆయన ఏమి చెప్పాడో ఖచ్చితంగా అదే దాని భావమైయున్నది! "లోతు దినములలో జరిగినట్లే, అలాగే మనుష్యకుమారుని రాకడలో జరుగుతుంది." లోతు దినాలలోని సంగతి ఏమిటి? మనము కేవలం ఒక్క క్షణం వెనుకకు వెళ్ళి, వారు ఏమి చేశారో చూద్దాము.

62 లోతు దినాల్లో అక్కడ మూడు తరగతుల ప్రజలున్నారు: విశ్వాసి, వేష-ధారి, మరియు అవిశ్వాసి. ప్రతి గుంపులో కూడా, అలాంటి వారు ఉంటారు.

ఆ సొదొమీయులు అవిశ్వాసులని మనము కనుగొంటాము.

లోతు ఒక వేష-ధారియైయున్నాడు.

63 అబ్రాహాము విశ్వాసియైయున్నాడు. నిబంధన స్థిరపరచబడినది అతనికే. వాగ్దాన కుమారుడి కొరకు కనిపెట్టుచున్నది అతడే. దాని కొరకు ఎదురుచుస్తున్నది అతడే. ఆమేన్. (నాకు నేనే "ఆమేన్" చెప్పుకొనుటలేదు. ఆమేన్ అనగా "ఆలాగు జరుగును గాక!") మరియు అది వాస్తవమే. అబ్రాహాము సొదొమలో లేడు. అబ్రాహాము సొదొమకు ఆవల మరియు వెలుపల ఉన్నాడు. అతడు ఈనాటి అత్మసంబంధమైన సంఘానికి సాదృశ్యముగా ఉన్నాడు.

64 లోతు ఇంకను సొదొమలో ఉన్న ఒక సంఘశాఖ సంఘమునకు సాదృశ్యముగా ఉన్నాడు. గమనించండి, బైబిలు ఇట్లు చెప్పుచున్నది, "సొదొమయొక్క పాపములు దినదినము నీతిగల తన మనస్సును నొప్పించెను." దానికి వ్యతిరేకంగా నిలబడటానికి అతనికి ఎందుకని సరిపడా దమ్ము లేదు? నేటి దినాల్లో సంఘములో కూర్చున్న చాలమంది మంచివారు, బయటకు చూసి మరియు పొట్టి లాగులను తొడుక్కున్న స్త్రీలను మరియు ఇట్టి కార్యాలను చేస్తున్న పురుషులను, మరియు వారి సభ్యులు వెళ్ళి, ఆదివారమున సంఘమునకు హాజరగుటకు బదులు, గోల్ఫ్ ఆడుటకు, పిక్నిక్ పార్టీలకు మరియు ఈత కొట్టుటకు, మరియు అట్టి కార్యాలకు వెళ్ళుటను చూస్తున్నారు. బుధవారం రాత్రి, చర్చికి హాజరగుటకు బదులు, ఇంట్లో కూర్చొని టెలివిజన్లు చూస్తుండుటను కనుగొంటారు. దాని గూర్చి ఏదైనా మాట్లాడాలని వారు అనుకుంటారు, కానీ బోర్డు సభ్యులు వారిని వెలివేస్తారు. విషయం ఏమిటి? అది మరలా తన కిటికీలో నుండి బయటకు చూసి, పాపమును చూస్తూ, మరియు పాపమును "పాపము" అని పిలుచుటకు భయపడే అదే లోతు!

65 అబ్రాహాము వారియొక్క గందరగోళములో లేడు, అతడు దానికి వెలుపల ఉండియున్నాడు. అతడు ఆత్మసంబంధమైన సంఘానికి సాదృశ్యముగా ఉన్నాడు. ఇప్పుడు ఆ అంత్య కాలమున, సరిగ్గా ఆ అగ్ని కురవడానికి ముందు ఏమి జరిగినదో గమనించండి. మరియు వారు అన్యజనులై యుండిరి. ఈనాటి అన్య ప్రపంచముపై అగ్ని కురవడానికి అది ముంగుర్తైయున్నది, రాజ్యములు కూలిపోయి మరియు అవి దహించబడునప్పుడైయున్నది. "ఆకాశములు రవులుకొనును," అని ప్రభువు సెలవిచ్చుచున్నాడు, "మరియు అవి మిక్కుటమైన వేండ్రముతో లయమైపోవును." అది దానియొక్క ఛాయయైయున్నది.

66 మనమిప్పుడు వారిని ఊహించుదాము. ఇక్కడ అబ్రాహాము ముందే వెలుపటనున్నాడు, సొదొమలో లేడు, అతడు సొదొమకి వెలుపల ఉన్నాడు. లోతు ఇంకను సొదొమలోనే ఉన్నాడు.

67 వింతైన కార్యమేమిటనగా, ఒక ఉదయాన్న ఎండవేళలో, దాదాపు పదకొండు గంటలకి కావచ్చును, ముగ్గురు వ్యక్తులు, సాధారణమైన వ్యక్తులు, ఆ దారిన నడుచుకుంటూ వచ్చుటను అతడు చూసాడు. అబ్రాహాము సింధూర వృక్షము క్రింద కూర్చొని, విశ్రాంతి తీసుకుంటున్నాడు. అతడు బహుశా, మందను తీసుకొని ఆ ఉదయం బయటకు వెళ్ళి, దాదాపు మధ్యాహ్న వేళలో, తిరిగి వచ్చియుండవచ్చును. మరియు ముగ్గురు వ్యక్తులు వచ్చుటను అతడు చూసాడు. మరియు వారి విషయమై, ఏదో ప్రత్యేకత ఉన్నది, అది ఒక గంటను మ్రోగించినది. ఓ, మై!

68 దేవుని విషయమై ఎల్లప్పుడూ ఒక ప్రత్యేకత ఉంటుంది, అది ప్రజల మధ్యకి వచ్చినప్పుడు, అది ఒక గంటను మ్రోగిస్తుంది. వారు దానిని ఎరుగుదురు. అక్కడ ఒక నిర్ధారణ ఉన్నదని, ఏదో వారికి చెప్తుంది.

69 అబ్రాహాము పరిగెత్తుకుంటూ వెళ్ళి, ఇట్లు చెప్పాడు, “నా ప్రభువా, రమ్ము మరియు నన్ను కొన్ని నీళ్ళను తేనిమ్ము, వాటిని తెచ్చి మరియు నీ పాదాలు కడిగి, మరియు నీకు కొంచెం రొట్టెను ఇవ్వనిమ్ము, మరియు ఆ తరువాత, మీ మార్గాన మీరు వెళ్ళవచ్చును.” కావున అతడు వెళ్ళాడు. అతడు మందలోనికి పరుగెత్తుకొని వెళ్ళి ఒక దూడను తీసుకొని మరియు దానిని చంపి, దానిని సిద్ధపరచుటకు దాసునికి ఇచ్చాడు. గుడారములో, క్రిందకు వెళ్ళి, మరియు శారాతో పిండిని పిసికించి, కొన్ని, లేదా కొంత ఆహారమును, కొన్ని రొట్టెలను, మరియు పొయ్యి మీద కొన్ని కేకులను తయారు చేయించాడు. వాటిని బయటకు తెచ్చి మరియు వడ్డించాడు. వారు, అక్కడ కూర్చొని తినుచుండగా, వారు గమనించడం ప్రారంభించారు, ఈ మనుష్యుడు సొదొమ వైపు చూస్తూ ఉన్నాడు. మరియు ఆయన అన్నాడు...

70 మీకు గుర్తున్నదా, వారిలో ఇద్దరు, సొదొమలోకి వెళ్ళారు. ఇద్దరు సొదొమకు వెళ్ళారు. దయచేసి దీనిని తప్పిపోకండి. యేసు చెప్పినదానిని నేను గుర్తింపజేస్తున్నాను. వారిలో ఇద్దరు లోతును మరియు బయటకు తీసుకురాబడుటకు ఏది సిద్ధముగా ఉన్నదో దానిని బయటకు తెచ్చుటకు సొదొమకు వెళ్ళారు. మరియు అక్కడ క్రిందకు వెళ్ళిన ఆ ఇద్దరు, అక్కడకు వెళ్ళి మరియు ప్రకటించారు. (మరియు అబ్రాహాముతోనే ఉండిపోయిన ఒకరు ఉన్నారు. ఆయన చేసిన సూచనను గమనించండి.) అక్కడ క్రింద వారు ఒక సూచనను కలిగియున్నారు, అక్కడ...ఆ సొదొమీయులు గ్రుడ్డితనముతో మొత్తబడ్డారు. సువార్తను ప్రకటించుట అనేది ఎల్లప్పుడూ అవిశ్వాసికి గ్రుడ్డితనం కలుగజేస్తుంది. మరియు అది ఏమి చేసినదో గమనించండి.

71 ఇప్పుడు, వెనుక ఇక్కడ ఒకరు నిలబడియున్నారు మరియు అబ్రాహాము యెదుట ఒక సూచనను జరిగించారు.

72 ఇప్పుడు, మీరు ఎన్నడైనా గమనించారా? ఏ చరిత్రకారుడైనా, లేఖనాలను అనుసరించండి, చరిత్రను అనుసరించండి, సంఘకాలములలో ప్రపంచములోని

నామకార్థ సంఘాలకు అక్కడున్న సంఘ సంస్థల వద్దకు అబ్రాహాము వలె, h-a-m తో ముగించబడే పేరుగల, ఒక మనుష్యుడు, వెళ్ళినటువంటి సమయము, మునుపెన్నడూ లేదు. అయితే ఈనాడు వారు ఒకరిని కలిగియున్నారు, G-r-a-h-a-m. అది నిజము. అక్కడికి వెళ్ళుచు, వారిని బయటకు పిలుచుచున్నాడు. దాని ద్వారా అతడు అద్భుతమైన పనిని చేస్తున్నాడు. గ్రహామ్, దేవుని సేవడైన బిల్లీ గ్రహామ్, సంఘ సంస్థలు, రాజకీయ వేత్తలు మరియు మొదలగువారి మధ్య, వాటిని బ్రద్దలు చేయుచూ, అక్కడ ఉన్నాడు.

73 ఈ మధ్యనే ప్రెసిడెంటు పదవికి పోటీ చేయాలని వారు అతణ్ణి కోరినప్పుడు, అతడు దానిని బొత్తిగా నిరాకరించాడు. అందుకై, దేవుడు అతణ్ణి దీవించును గాక. అంతెందుకు, ఆ విస్కీ కంపెనీలు, అది ఎలాగైతే ఉండేదో అలా ఉండుటకు అతడు ఆ మొదటి అడుగునే వేయలేదు. అతడు ఎలాగైనా వాటిని తొలగిస్తాడు గనుక, ఆ సిగరెట్టు కంపెనీలు మరియు అటువంటివారు, లక్షల కొలది డాలర్లను వెచ్చించియుండేవారు. చూడండి, సొదొమీయులకు దేవుని యొక్క వర్తమానికుడిగా అతడు అక్కడ ఉన్నాడు. అది ఖచ్చితం.

74 అయితే గుర్తించుకోండి, మరొక వ్యక్తి అనగా అక్కడ అబ్రాహాముతో ఉండిన, ఒక వ్యక్తి ఉన్నాడు, ఆధునిక సువార్తికుల వలె ప్రకటించడానికి అక్కడికి వెళ్ళిన ఆ ఇద్దరు కాదు. గమనించండి, అక్కడే ఉండిపోయిన ఒకరు ఉన్నారు. ఇద్దరు ఆ మార్గమున వెళ్ళారు, మరియు ఒకరు అబ్రాహాముతో ఇక్కడ ఉన్నారు. మరియు అబ్రాహాముతో ఉన్న ఆయన అతనికి ఒక సూచనను ఇచ్చాడు.

75 ఇప్పుడు గమనించండి, అతని పేరు "అబ్రాము" అతని భార్య పేరు "శారాయి." దానికి కేవలం ఒకటి లేదా రెండు రోజులకు ముందు, దేవుడు అతనికి ప్రత్యక్షమై మరియు అతనితో ఇట్లు చెప్పాడు, "ఇప్పుడు నేను నీ పేరును అబ్రాము నుండి అబ్రాహాముగా మార్చుచున్నాను." (చూడండి, G-r-a-h-a-m ఆరు అక్షరాలు, మనుషుడు.) కాని A-b-r-a-h-a-m ఏడు, ఏడు అక్షరాలు; h-a-m తో ముగించబడుతుంది, h-a-m.

76 ఇప్పుడు, ఇక్కడ ఆత్మ సంబంధమైన సంఘములో అక్కడ, అబ్రాహాము దగ్గర ఒకరు ఉన్నారు, మరియు ఆయన ఏమి చెప్పాడో గమనించండి. ఆయన ఇట్లు చెప్పాడు, "అబ్రాహాము," ("అబ్రాము" కాదు) "అబ్రాహాము, నీ భార్య ఎక్కడ" ("S-a-r-r-a" కాదు) "S-a-r-a-h? నీ భార్యయైనా శారా ఎక్కడ?"

77 అతడు ఏమి చెప్పాడో గమనించండి, "ఆమె నీ వెనకనున్న గుడారములో ఉన్నది."

78 మరియు ఆయన ఇట్లు చెప్పెను, "నేను నిన్ను దర్శిస్తాను. నేను నిన్ను దర్శించబోవుచున్నాను." ఆ వ్యక్తిగత సర్వనామమును చూడండి, ఆ ఒక్కడు, ఆయన చేసిన వాగ్దానము ప్రకారమైయున్నది. అది దేవుడే! ఆయనే ఇట్లు చెప్పెను, "నేను నిన్ను దర్శించబోవుచున్నాను."

79 మరియు శారా, (మనమందరమూ అర్థం చేసుకోగల విధానములో) తనకు తానుగా, తనలో తాను నవ్వుకున్నది, ఆమె ఇట్లన్నది, "నేను, ఒక వృద్ధురాలను, నా యజమానుడు, నూరేండ్ల వయసు గలవాడు" (అది అబ్రాహామే) "వృద్ధుడు, యౌవనస్తులుగా జీవితము గతించిపోయినది." ఇట్లనుకున్నది, "అంతేకాదు,

మేము ఇక ఎంతమాత్రము అటువంటి సుఖమును పొందలేము, నేను వృద్ధురాలను మరియు అతడు వృద్ధుడైయున్నాడు." మరియు ఇట్లనుకున్నది, "మేము దానిని కలిగియుండలేము." మరియు ఇట్లన్నది, "ఎలా? ఈ సంగతులు సాధ్యము కావు!"

80 మరియు ఆ—ఆ మనుష్యుడు (మానవ శరీరములో ఉన్న దేవుడు) ఇట్లు చెప్పెను, "ఈ విషయాలు చెప్పుకొనుచు, ఎందుకని శారా నవ్వుకొనుచు సందేహపడుచున్నది?" అది ఆయన వెనుకనున్న, గుడారములోయైయున్నది.

81 ఇప్పుడు గమనించండి, యేసుక్రీస్తు కలిగియున్న పరిచర్య అదే కదా! ఆయన జనసమూహమును చూసి మరియు వారి ఆలోచనలను గ్రహించాడు. ఆయన పేతురుతో అతడు ఎవరన్నది మరియు అతని తండ్రి పేరు ఏమిటన్నది చెప్పాడు. నతనయేలుతో కూడా చెప్పాడు.

82 ఆమె ఇట్లన్నప్పుడు, ఆ బావి దగ్గర ఉన్న స్త్రీతో చెప్పాడు...ఆయన ఇట్లన్నాడు, "వెళ్ళి నాకు త్రాగుటకు తెమ్ము," లేదా "నాకు దాహమునకిమ్ము."

83 అందుకామె ఇట్లన్నది, "అయ్యా, మీకు...యూదులైన మీకు సమరయులతో మాట్లాడటం వాడుక కాదు కదా. మనకు ఒకరితో ఒకరికి సాంగత్యాలు ఉండవు."

84 ఆయన ఇట్లన్నాడు, "కానీ నీవు ఎవరితో మాట్లాడుచున్నావన్నది నీవు ఎరిగియుంటే, నీవే నన్ను దాహమునకు అడుగుదువు." ఆ సంభాషణ అలా కొనసాగినది. ఆయన ఇట్లు చెప్పెను, "వెళ్ళి నీ పెనిమిటిని తీసుకొని ఇక్కడికి రమ్ము."

ఆమె ఇట్లు చెప్పినది, "నాకు పెనిమిటి లేడు."

ఆయన ఇట్లన్నాడు, "నీవు చెప్పిన మాట సరియే, ఏలయనగా నీకు ఐదుగురు పెనిమిట్లు ఉండిరి."

అందుకామె ఇట్లన్నది, "అయ్యా!"

85 దానికి మరియు ఆ దినము యొక్క ఆ—ఆ యాజకులకు మధ్య ఉన్న తేడాను చూడండి, ఆ సంఘ సమైఖ్య వేరొక దినము యొక్క అబద్ధపు వెలుగులో జీవిస్తున్నది. వారు ఇట్లన్నారు, "ఇది దయ్యము." అది అవసరమైయున్నది గనుక, వారు వారి సంఘానికి ఏదో ఒక సమాధానము ఇచ్చుకోవలసియున్నది.

86 అయితే ఆ ముందుగా నిర్ణయించబడిన విత్తనాన్ని తన హృదయమందు కలిగియున్న, ఆ దీనురాలైన స్త్రీ ఏమి చేసిందంటే...అటువంటి విషయాలతో ఆమె విసిగిపోయినది మరియు అలసిపోయినది, ఆమె ఒక వేశ్యగా వీధులవెంట తిరిగినది. కానీ ఆమె దానిని చూసినప్పుడు, ఆమె ఇట్లన్నది, "అయ్యా, నీవు ఒక ప్రవక్తవని నేను గ్రహించుచున్నాను. నాలుగు వందల సంవత్సరాలుగా మాకు ఒక్కడును లేడు, మరియు మెస్సీయ వచ్చినప్పుడు ఆయన ఇటువంటి కార్యములు చేస్తాడని మాకు చెప్పబడినది." ఓ, మై! అక్కడ పడియున్న ఆ విత్తనం జీవములోనికి గెంతినది! ఎందుకని? దానికి ఎటువంటి అనువాదము అవసరం లేదు.

87 యేసు ఇట్లన్నాడు, "నీతో మాట్లాడుచున్న నేనే ఆయనను." దానికి ఎటువంటి అనువాదము అవసరం లేదు. ఆయన అద్భుతమును చేసి మరియు ఆయనే ఆ మెస్సీయ అని సాక్ష్యమిచ్చాడు, ఆమేన్, మరియు సరిగ్గా దేవుడు

వాగ్దానము చేసినదానికి సాక్ష్యమిచ్చాడు ("మీ దేవుడైన ప్రభువు నావంటి ఒక ప్రవక్తను పుట్టించును," అని మోషే చెప్పెను). అదేమిటి? లేఖనము యొక్క నిర్ధారణయైయున్నది!

88 ఆమె పట్టణంలోనికి పరుగెత్తుకొని వెళ్ళి, మరియు ఇట్లు చెప్పినది, "మీరు వచ్చి, నేను చేసినవన్నియు నాతో చెప్పిన మనుష్యుని చూడండి. ఈయన క్రీస్తు కాడా? ఈయన ఆయన కాడా? నేను చేసినవన్నీ ఆయన నాతో చెప్పాడు."

89 ఇప్పుడు గమనించండి, యేసు, అక్కడ ఆ మనుష్యునిలో ఉండి ఆ గుడారము వైపు తన వీపును త్రిప్పుకొని మరియు గుడారము లోపల ఉన్న శారా ఏమి ఆలోచిస్తుందోయని చెప్పినది ఆయనే.

90 హెబ్రీ పత్రిక, 4వ అధ్యాయంలో, దేవుని యొక్క వాక్యము ఇట్లు చెప్తుంది, అది...ఆయన ఇలా చెప్పాడు, "దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండు-అంచులుగల ఎటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్ళును మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను మరియు ఆలోచనలను వివేచించునదైయున్నది." అది వాక్యమైయున్నది! మరియు ఒక ప్రవక్త వచ్చిన ప్రతీసారీ, అతడు వాక్యముతోనే వస్తాడు. మరియు ఆయనే ఆ కాలానికి వాక్యమైయున్నాడు. మరియు అతడు ఏమి చేసాడు? అతడు హృదయములో ఉన్న తలంపులను వివేచించిన ప్రవచనకర్తయైయున్నాడు.

91 అదే యేసుక్రీస్తులో జరిగినది ఎందుకనగా ఆయన వాక్యము యొక్క సంపూర్ణతయైయున్నాడు.

92 మరియు యేసు ఇట్లు చెప్పెను, "సొదొమ దినములలో జరిగినట్లే, మనుష్యకుమారుని రాకడలో జరుగును." దేవుని యొక్క ఆత్మ మానవుల రూపములో భూమి మీదకి వచ్చును, దేవుడు మానవ శరీరములో ప్రత్యక్ష్యమయ్యాడు (ఆమేన్! మీరు దానిని చూస్తున్నారా?), మరియు మానవ శరీరములో దేవుడు సొదొమలో చేసిన అదే కార్యమును చేస్తాడు. గుర్తించుకోండి, వారు ఒక వాగ్దాన కుమారుని కొరకు ఎదురుచూస్తున్నారు. మరియు, సరిగ్గా దాని తరువాత, వాగ్దాన కుమారుడు వచ్చాడు. వాగ్దాన కుమారుడు రాకముందు సొదొమ మరియు, అహ్, అబ్రాహాము గుంపు చూసిన చివరి సూచన అదే. మీరు దానిని గమనించారా? మరియు ఇప్పుడు ఆత్మ సంబంధమైన సంఘము ఆ ఘడియకు వచ్చియున్నది.

93 ఎవరో ఇట్లన్నారు, "సహోదరుడా బ్రెన్హామ్, 'అది దేవుడని' నీవు చెప్పావా?"

94 అది దేవుడని, బైబిలు గ్రంథమే చెప్పినది! దానికి ఎటువంటి అనువాదము అవసరం లేదు. ఆయన ఎలోహీం అయ్యున్నాడు. అబ్రాహాము ఆయనను అలాగే పిలిచాడు. ఏ బైబిలు పాఠకుడికైనా అది తెలుసు. ఎలోహీం, "సర్వ-సమృద్ధి గలవాడు." ఆయన మొదటివాడు, కడపటివాడు; ఆదియు, అంతమునైయున్నాడు. ఎలోహీం! అబ్రాహాము ఆయనను "ఎలోహీం," అని పిలిచాడు. దేవుడు, పెద్ద అక్షరాలలో, హెబ్రీ భాషలో, ఎలోహీం; సరిగ్గా, "ఆది యందు దేవుడు," వలె ఎలోహీం అని ఉన్నది.

95 ఆయన మానవుడి వస్త్రాలు ధరించి, మానవుడి ఆహారాన్ని భుజిస్తూ, మానవ శరీరములో ప్రత్యక్ష్యపరచుకున్న ఎలోహిం అయ్యున్నాడు. ఆమేన్! అంత్య దినములలో తన ప్రజల మధ్యన దేవుడు మరలా మానవ శరీరములో ప్రత్యక్షమవుతాడు అనుటకు అది ఒక సూచనయైయున్నది! ఆమేన్! యేసు ఇట్లు చెప్పెను, "నేను చేయు క్రియలు మీరును చేతురు. మరియు సొదొమ దినములలో జరిగినట్లే, మనుష్యకుమారుని రాకడలో జరుగును." ఆమేన్! దానికి ఎటువంటి అనువాదము అవసరం లేదు; అది ప్రత్యక్ష్యపరచబడటం కావాలి, దానికి అవసరమైనది అదే. ఆమేన్. మీరు దానిని నమ్ముచున్నారా?

మన తలలు వంచుదాము.

96 మా పరలోకపు తండ్రీ, నీవు ఈ సంగతులు చెప్పావు గనుక, ఈ రాత్రి నీవు చేసిన వాగ్దానమును, నీ ముందు పెడుతున్నాము. నీవే వాటిని వాగ్దానము చేసావు. నీ వాక్యమును నీవు తప్ప వేరెవ్వరూ జీవింపజేయలేరు. నీవిట్లు చెప్పావు, "వెలుగు కలుగును గాక," మరియు వెలుగు కలిగెను. దానిని ఎవ్వరూ అనువదించనక్కర్లేదు, అది ప్రత్యక్ష్యపరచబడినది.

97 ప్రవక్తయైన యెషయా చెప్పిన దానిని, మేము ప్రస్తావించినట్లు, "ఒక కన్యక గర్భవతియగును," ఆమె గర్భవతియైనది; దానికి ఎటువంటి ప్రత్యక్ష్యత అవసరం లేదు, ఆమె గర్భవతియైనది. జరిగింది అదే.

98 ఆయన వచ్చినప్పుడు, ఆయన బేత్లెహేములో జన్మిస్తాడని నీవు చెప్పావు, "యూదయ, బేత్లెహేము నుండి వచ్చును. ఇశ్రాయేలు యొక్క యూదా ప్రధానులలో, నీవు అల్పమైనదానవు కాదా? అయితే నా ప్రజలను ఏలబోవువాడు నీలో నుండి వచ్చును."

99 ఆయన చేయు కార్యాలు, సిలువలో ఆయన ఏమని కేక వేస్తాడో, ఆయన పాదాల్లో చేతుల్లో మేకులు కొట్టబడి, ఆయన ఎలా శిక్షించబడతాడో చెప్పావు; "మన అతిక్రమక్రియలను బట్టి అతడు గాయపరచబడెను, మన దోషములనుబట్టి నలుగగొట్టబడెను; మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను; అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది."

100 దావీదు పలికినదానిని నీవు చెప్పావు, "నేను ఆయన ఆత్మను పాతళములో విడిచిపెట్టను, నా పరిశుద్ధుని కుళ్ళు పట్టనియ్యను." మరియు మూడవ రోజున, డెబ్బై-రెండు గంటలలోగా ఆయన దేహము కుళ్ళు పట్టకముందే, దేవుని వాక్యము ఇట్లు చెప్పినది, "ఆయన తిరిగి లేచును." (వారు ఆయన దేహాన్ని దొంగిలించారు అని వారన్నారు; వారింకనూ దానిని నమ్ముచున్నారు.) కానీ ప్రభువా, మేము నీ వాక్యమును, నమ్ముచున్నాము! అది ప్రత్యక్ష్యపరచబడినది. యేసుక్రీస్తు తిరిగి లేచాడు మరియు ఆయన ఇట్లు చెప్పాడు, "నేను-‐‐ఇదిగో, నేను యుగసమాప్తి వరకు, సదాకాలము మీతో కూడ ఉన్నాను."

101 నీవు ఈ రాత్రి ఇక్కడ ఉన్నావని మేము నమ్ముచున్నాము. నీవు ఎప్పుడూ ఉన్నట్లుగానే, ఈ రాత్రి కూడా అదే యేసుక్రీస్తుగా ఇక్కడ ఉన్నావని, మేము నమ్ముచున్నాము. మరియు నిన్ను నీవు ప్రత్యక్ష్యపరచుకొనుటకు వినియోగించుకోడానికి కేవలం, కండ్లు, కాళ్ళు, నోరు, ప్రాణము, దేహముల కొరకు నీవు వెదకుచున్నావు. దేవా, సజీవుడైన యేసుక్రీస్తు మా మధ్య జీవించుటను

మేము చూచునట్లు, ఈ రాత్రి మమ్మల్ని పరిశుద్ధపరచుము. ఆయనను రానిమ్ము! అప్పుడు, ఆ దినమున వచ్చి, "మేము యేసును చూడగోరుచున్నామని," చెప్పిన ఆనాటి గ్రీకుల యొక్క ఆకలి వలె, అది ఉంటుంది. మరియు వారు ఆయనను చూడగలిగారు. ఓ, వారు ఆయనను చూసినప్పుడు అది ఎటువంటి పులకింతగా ఉండియున్నదో కదా!

102 దేవా, నీవు ఈ రోజును అదే రీతిగా ఉన్నావు. మరియు మేము ఆకలిగొన్నయెడల మేము నిన్ను చూడగలమని నీవు వాగ్దానం చేసావు. "కొంత కాలమైన తర్వాత, లోకము ఇక నన్ను చూడదు" (అనగా అవిశ్వాసి); "అయితే మీరు నన్ను చూతురు, ఏలయనగా యుగసమాప్తి వరకు, నేను మీతోను, మీలోనూ ఉంటాను." నీవు నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నావని మాకు తెలియును.

103 ప్రభువా, ఆ మాటలు పలుకబడియున్నవి, అవి వ్రాయబడియున్నవి, దేవుని మహిమకై, ఆయన తన మాటను నిలబెట్టుకుంటాడని చూపించుటకై, ఇప్పుడు అవి నెరవేర్చబడును గాక. ఆమేన్. దేవుడు మిమ్మల్ని దీవించును గాక.

104 ప్రార్థన వరుసను నేను పిలువబోవుచున్నాను. బిల్లీ, తాను ఒకటి నుండి వంద వరకు, లేదా ఇంకా అలా ప్రార్థనా కార్డులను ఇచ్చినట్లు చెప్పాడని నేను నమ్ముచున్నాను. ప్రస్తుతం అతడు ఇక్కడ లేడు. అది...ప్రార్థనా కార్డు సంఖ్య ఎంత...ఎవరైనా మీ దాని వెనుక చూడండి...దానికి—దానికి ఒక సంఖ్య మరియు ఒక—ఒక అక్షరం ఉంటుంది (A, B, C, D, లేదా...). అది ఏమిటి, A ఉందా? సరే.

105 మనము ఇట్లు తీసుకుందాము A, ఒకటవ సంఖ్య, రెండు, మూడు, నాలుగు, ఐదు. కేవలం ఇలా నిలబడటం ప్రారంభించండి. A, ఒకటవ సంఖ్య, రెండవ సంఖ్య, మూడవ సంఖ్య, నాలుగవ సంఖ్య. నాలుగు, వారు నిలబడటం కనబడుట లేదు. ప్రార్థన కార్డు నాల్గవ సంఖ్య. ఒకటి, రెండు, మూడు. ప్రార్థన...బహుశా వారు నిలబడలేకున్నారేమో. వారు నిలబడలేనట్లైతే, ఎవరైనా సరే మీ ప్రక్కవారి కార్డును చూడండి, అతని వద్ద కార్డు ఉండి మరియు అతడు నిలబడలేకపోవుచున్నాడేమో. ఇప్పుడు త్వరగా. అదిగో అక్కడున్నారు, నాలుగు. ఐదు, ప్రార్థన కార్డు ఐదవ సంఖ్య. ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది, పదకొండు, పన్నెండు. మీ సంఖ్యలు పిలువబడుచుండగా ఇప్పుడు ఇక్కడ పైకి రావడం ప్రారంభించండి. ఒకటవ సంఖ్య, రెండు, మూడు, నేరుగా ఇటు వైపు రండి. ప్రార్థన కార్డు ఒకటవ సంఖ్య, రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది, పదకొండు, మీ స్థానాలను తీసుకోండి. పదకొండు, పన్నెండు, పదమూడు, పద్నాలుగు, పదిహేను, పదహారు, పదిహేడు, పద్దెనిమిది, పంతొమ్మిది, ఇరవై, ఇరవై-ఒకటి, ఇరవై-రెండు, ఇరవై-మూడు, ఇరవై-నాలుగు, ఇరవై-ఐదు. లేవలేనివారు ఎవరైనా...

106 అక్కడ వెనుక చక్రాల కుర్చీలో ఉన్న ఒక యవ్వనస్తుణ్ణి నేను చూస్తున్నాను. కుమారుడా, నీ సంఖ్య పిలువబడి, మరియు—మరియు నీవు రాలేనట్లయితే... సరి, కేవలం నీ చెయ్యి పైకెత్తు, నీవు ఇక్కడకు వచ్చేలా మేము చూసుకుంటాము. చూశారా?

107 ఇక్కడ ప్రార్ధనా కార్డులు లేకుండా మరియు అనారోగ్యంతో ఎంతమంది ఉన్నారు? ఎక్కడున్నా గాని, మీ చేతులు చూద్దాం. సరిగ్గా ఇక్కడ, అవును, మీ చేతులు పైకెత్తండి. మీరు నమ్ముతున్నారా? వారు వారిని ఒక చోట చేర్చుచుండగా, మీరు, ఆయన నిన్నా మరియు నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నాడు అను దీనిని నమ్ముతున్నారా? ఎంత మంది? ఈ సేవకులని గమనించండి; సహోదరులారా, ఆయన మన బలహీనతల యొక్క అనుభూతిచేత తాకబడగల, ఒక ప్రధాన యాజకుడు అని ఈ దినమున లేఖనము చెప్పడంలేదా? అది సరియేనా? దానిని ఎంతమంది నమ్ముతున్నారో, మీ చెయ్యిని పైకెత్తండి? ఆయన మన బలహీనతల యొక్క అనుభూతిచేత తాకబడగల ఒక ప్రధాన యాజకుడైయున్నాడు.

108 పిదప, "ఆయన నిన్నా మరియు నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నాడు," అని బైబిల్ చెప్పుచున్నట్లైతే ఎంతమంది దానిని నమ్ముతున్నారు? అట్లైనయెడల ఆయన ఈ రోజు ఎలా పని చేస్తాడు? ఆయన నిన్న చేసిన రీతిగానే ఈ రోజు పని చేయవలసియున్నది. అది సరియేనా? ఈ రాత్రి ఆయన ఎక్కడ ఉన్నాడు? ఆయన దేహము, మహోన్నతుని కుడిపార్శ్వమున కూర్చుండెను; ఆయనను తెలియజేయుటకు, పరిశుద్ధాత్మ ఇక్కడ భవనంలో ఉన్నాడు.

109 గమనించండి, ఇప్పుడు చూడండి. అక్కడ గతంలో ఒక దినమున ఒక స్త్రీ ఆయన వస్త్రమును తాకినప్పుడు, ఏమి జరిగినది? మనము చెప్పుకొనునట్టి ఒక ప్రార్ధనా కార్డు, ఆమె దగ్గర లేదు, కానీ ఆమె ఆయన వస్త్రమును ముట్టినది. మరియు ఆమె ఆయన వస్త్రమును ముట్టినప్పుడు, యేసు వెనుకకు తిరిగి మరియు ఇట్లన్నాడు, "నన్ను ఎవరు ముట్టుకున్నారు?"

110 పేతురు ఆయనను గద్దించి, మరియు ఇట్లన్నాడు, "ఏమిటి, ప్రభువా, అది అసలు అర్ధవంతంగా అనిపించడంలేదు. ఎందుకు, అందరూ నిన్ను ముట్టుటకు ప్రయత్నిస్తున్నారు. 'ఎవరు నన్ను ముట్టుకున్నారు' అని, ఎందుకు అడుగుచున్నావు?"

111 ఆయన ఇట్లన్నాడు, "అయితే నేను బలహీనమైనట్లు నేను గ్రహిస్తున్నాను." అది ఎంత మందికి తెలుసు? ప్రభావము, అనగా "బలము," ఆయనలో నుండి వెళ్ళినది. "నేను బలహీనుడనయ్యాను, ఒక భిన్నమైన స్పర్శతో ఎవరో నన్ను తాకారు." మరియు వెనుకకు తిరిగి ఆ విశ్వాసపు గాడి ఎక్కడున్నదో కనుగొనేంతవరకు ఆయన చూసాడు.

112 అందరూ "ఓ బోధకుడా, మేము నిన్ను నమ్ముచున్నాము," అని చెప్పుచు ఆయనపై చేతులుంచుచున్నారు, మరియు అదంతా చేస్తున్నారు.

113 అయితే దానిని నిజంగా నమ్మిన ఒకరు ఉన్నారు. మరియు ఆమె ఆయన వస్త్రమును ముట్టి మరియు ఆమె స్వస్థపరచబడినదని నమ్మినది, ఎందుకనగా ఆమె దానిని చేయగలిగిన యెడల జరిగేది అదే అని ఆమె తన హృదయములో అనుకున్నది.

114 ఆయన వెనుకకు తిరిగి ఆమెను కనుగొనేవరకు జనాలలో వెతికాడు, మరియు ఆయన అన్నాడు...ఆమె రక్తధార కట్టినదని మరియు ఆమె స్వస్థపరచబడినదని ఆమెతో చెప్పాడు. అది నిజమేనా? ఇప్పుడు, జనసమూహములో, ఆయన చేసిన విధానము అదేయైయున్నది.

115 ఇప్పుడు, ఆయన మృతుడు కాడని నేను నొక్కి వక్కాణిస్తున్నాను, ఆయన ఎప్పుడూ ఉన్నట్లుగానే ఈనాడు అంతే సజీవుడిగా ఉన్నాడు. మరియు బైబిలు చెప్పెను, స్వయంగా యేసు, ఇట్లు చెప్పెను, "సొదొమ దినములలో జరిగినట్లు, మనుష్యకుమారుని రాకడలో జరుగును."

116 ఇప్పుడు చూడండి, దేవుడు ఇక్కడ పైన ఎటువంటి ఒక వరమును కలిగియున్నప్పటికినీ, దానికి ప్రతిస్పందించడానికి, అక్కడ క్రింద కూడా, ఒకటి ఉండవలసియున్నది. ఆయన ఒక పట్టణములోనికి వెళ్ళాడు, బైబిలు ఇట్లు చెప్పినది, "వారి అవిశ్వాసమును బట్టి ఆయన అక్కడ అనేక కార్యములు చేయలేకపోయెను." అది నిజమేనా? ఈనాడు అదే విధంగా ఉన్నది. మీరు ఆయనను నమ్మవలసియున్నది. మీరు ఆయనను తప్పక నమ్మవలసియున్నది. మీరు ఆ విధంగా మాత్రమే పొందుకోగలరు.

117 ప్రార్థనా వరుస సిద్ధంగా ఉన్నదా? ఇప్పుడు, కేవలం పది నిముషాలు అందరూ గౌరవనీయంగా ఉండండి. నేను అక్కడ వరకు వస్తానో లేదో తెలియదు, అక్కడ ఇరవై-ఐదు లేక ముప్పై మంది నిలబడియున్నారు. అయితే ఇప్పుడు, ప్రార్థనా వరుసలో, అక్కడ ప్రార్థనా వరుసలోనున్న మీలో నేను మీకు అపరిచితుడనని, మరియు మీ గురించి నాకు ఏమియు తెలియదని ఎరిగియున్నవారు, మీ చెయ్యి పైకెత్తండి. ప్రార్థనా వరుసలో ఉన్న ప్రతిఒక్కరూ.

118 ఇప్పుడు బయట జనసమూహములో, మీ గురించి నాకు ఏమియు తెలియదని ఎరిగియున్నవారు, మీ చెయ్యి పైకెత్తండి. ఇప్పుడు, ఇప్పుడు, స్నేహితుడా, నేను చెప్పడానికి ప్రయత్నిస్తున్నది ఇదే, చూడండి. ఇప్పుడు, అది ఇదే. వేదిక మీద ఈ సేవకులందరు ఉన్నారు. మరియు క్రీస్తు ఈ వాగ్దానమును చేశాడు. చూడండి, అది వ్రాయబడియున్నది. అది ఎప్పుడు జరుగనైయున్నది? అంత్య దినములలో, సరిగ్గా ప్రభువు యొక్క రాకడకు ముందు జరుగును. అది సరియేనా? అది అప్పుడు జరగవలసియున్నది.

119 ఇప్పుడు, అది ఈ దినమునకు ప్రవచించబడిన వాక్యమైయున్నది. లూథర్ వెలుగు కాదు; వెస్లీ వెలుగు కాదు; మరియు పెంతెకొస్తు వెలుగు కూడా కాదు. ఇప్పుడు అది మార్గంలో ముందుకు వెళ్ళిపోయినది. ఇప్పుడు, లూథర్ సరియే; మెథడిస్టు సరియే; బాప్టిస్టు సరియే; వారందరూ, పెంతెకొస్తు, మంచిదే. ఈ రాత్రి ఇక్కడ అన్ని రకాలవారు కూర్చొనియున్నారు. అది—అది—అది ఆ వ్యక్తులు కాదు. ఒకవేళ...

120 మీరు ఒక మెథడిస్టుకు ఎన్నడూ లూథర్ గురించి ఏదైనా చెప్పలేరు, ఎందుకనగా అతడు శుద్ధీకరణను నమ్ముతాడు మరియు లూథర్ నమ్మడు. చూశారా?

121 ఒక పెంతెకొస్తుకు "శుద్ధీకరణయే అంతా" అని మీరెన్నడూ చెప్పలేరు, అతడు వరముల యొక్క పునరుద్ధరణను చూసాడు. అతడు దానిని నమ్మబోవడం లేదు. లేదు, అతడు అంతకంటే ఎక్కువైనది కలిగియున్నాడు. చూశారా? మరియు మనము కలిగియున్న చివరి సంఘకాలము అదేయైయున్నది, మరియు ఇక ఎటువంటి సంఘకాలములు ఉండవని బైబిలు చెప్పుచున్నది.

122 అయితే ప్రజలను సమకూర్చుట అనేది ఒకటి ఉండవలసియున్నది, చూడండి, మరి అక్కడే మనము ఉన్నాము. ఇప్పుడు, చివరి సూచనను, జ్ఞాపకముంచుకోండి. మనము వాగ్దాన కుమారుని కొరకు ఎదురుచూస్తున్నామా? మీ చెయ్యి పైకెత్తండి. క్రీస్తులో ఉండుట ద్వారా మీరు అబ్రాహాము యొక్క సంతానమని మీరు నమ్ముతున్నారా? మీ చెయ్యి పైకెత్తండి. అట్లయినయెడల, అబ్రాహాము సంతానమా, మీ సూచనను పొందుకోండి! అది బయట బబులోనులో లేదు, అది బయట అక్కడ సంఘశాఖ ప్రపంచములో లేదు. బయట అక్కడ ఆ గందరగోళంలో లేనటువంటి, మీ మధ్యన అది ఉన్నది. దానిని నమ్మండి!

123 ఇక్కడ ఒక స్త్రీ ఉన్నది, ఆమె నాకు పూర్తిగా అపరిచితురాలు, దాదాపు ఒకే వయసు కలిగియున్నది. ఆ స్త్రీని నా జీవితంలో నేను ఎన్నడూ చూడలేదు. ఆమె రోగిగా ఉన్నట్లైతే, ఆమెను నేను స్వస్థపరచగలిగిన యెడల నేను దానిని చేసేవాణ్ణి. ఆమె గురించి నాకు ఏమియు తెలియదు. కొన్ని నిమిషాల క్రితం ఆమె తన చెయ్యి పైకెత్తడం మీరు చూశారా? నేను——నేను ఆమెను ఎన్నడూ చూడలేదు. ఆమె కేవలం అక్కడ నిలబడియున్న ఒక స్త్రీ అంతే.

124 ఈ రోజు వారు ఇక్కడికి వచ్చి మరియు ప్రార్థనా కార్డుల కట్టను తెచ్చి, వాటిని మొత్తం కలిపి మరియు వాటిని ప్రజలకు పంచారు. ఇక్కడ ఒకరికి ఒకటవ సంఖ్య వచ్చినది, మరియు అక్కడ వెనుక పదవ సంఖ్య వచ్చినది, పదిహేనవ సంఖ్య, ఏడవ సంఖ్య, సంఖ్య...ఆ విధంగా వచ్చియున్నవి. ప్రతి రోజు, అవన్నీ, సరిగ్గా మీ యెదుటనే కలపబడినవి. మరియు అవన్నీ పిలువబడినప్పుడు, ప్రతిచోట నుండి అవి పిలువబడుచున్నవి. చూశారా? మరియు, ఇప్పుడు, మీరు కనీసం ఒక ప్రార్థనా కార్డును కలిగియుండవలసిన అవసరం లేదు, కేవలం అక్కడ కూర్చొని మరియు నమ్మికయుంచండి. అంతెందుకు...

125 ఈ రాత్రి మిమ్మల్ని మీరు గిల్లుకోండి, మనము జీవించుచున్న ఘడియను మనము కనుగొందాము. చూశారా? ఇప్పుడు, స్నేహితుడా, దాదాపు అది ముగియనున్నది కూడా. సరిగ్గా ముగియనున్నది!

126 ఇప్పుడు, అబ్రాహాము యొక్క దేవుడు యేసుక్రీస్తును మృతులలో నుండి లేపినట్లైతే, మరియు ఆ యేసే సరిగ్గా వాగ్దాన కుమారుడు రావడానికి ముందు ఆ దూత (అనగా శరీరధారియైన దేవుడు) అబ్రాహాము...అబ్రాహాము యెదుట చేసిన అవే సూచనలు, అంత్య దినములలో జరుగునని వాగ్దానము చేసాడు, ఈ దినమున అదే కార్యము జరుగునని యేసు చెప్పాడు.

127 ఇప్పుడు, అణు ఆయుధాలను మరియు సంఘశాఖలను, మరియు వాటన్నిటిని, మరియు వారున్నటువంటి ఆ గందరగోళమును మనము చూస్తున్నాము. అక్కడ దూరాన్న ఒక బిల్లీ గ్రాహామును, మరియు ఓరల్ రాబర్ట్సను, మరియు అక్కడ బయట ఆ ప్రజలందరినీ మనము చూస్తున్నాము; అక్కడ ఆ పెంతెకొస్తు వర్తమానికుడు మరియు ఆ సంఘశాఖ వర్తమానికుడు, ఆ సూచనను జరిగించుటను, అదంతా జరుగుటను మనము చూస్తున్నాము. బిల్లీ గ్రాహాము, ఒక పరిపూర్ణమైన వేదపండితుడు, సంఘశాఖ దానిని నమ్ముతుంది. ఓరల్ రాబర్ట్స్, ఒక పరిపూర్ణమైన స్వస్థకుడు, సరిగ్గా పెంతెకొస్తు...

128 అయితే ఇక్కడ చూడండి, అబ్రాహాము సంతానముకు వాగ్దానము చేయబడినది ఇంకేదో ఉన్నది. అక్కడ దిగువున ఆ సంఘశాఖల మధ్య వారు ఉన్నారు; సంఘశాఖల *బయట* నుండి ఏదో జరగవలసియున్నది, ప్రజలను సమకూర్చుట. మనము దానిని రేపు రాత్రి కొరకు వదిలిపెడదాము.

129 గమనించండి, నాకు ఆ స్త్రీ తెలియదు. నేను నా వీపును ఆమె వైపుకు తిప్పుతాను. ప్రభువైన దేవుడు ఆ స్త్రీకి ఏదైనా చెప్పిన యెడల, అది——అది కుటుంబ విషయం కావచ్చును, ఆర్థిక విషయం కావచ్చును, బహుశా వ్యాధి సంబంధమైనది కావచ్చును; నాకు తెలియదు. అది సత్యమో కాదో ఆమెకు తెలుస్తుంది.

130 అప్పుడు చేసిన అదే క్రియను ఆయన ఈ రాత్రి చేసిన యెడల, దేవుడు... యేసుక్రీస్తు వాగ్దానము చేసినది అంత్య దినములలో ఇక్కడ ఉంటుందని మీరు నమ్ముతారా? మనము సొదొమలో వలె జీవిస్తున్నామనియు, ప్రపంచమంతా ఒక సొదొమ స్థితిలోకి వెళ్ళిపోయినదనియు ఎంత మంది నమ్ముతున్నారు? నేను ఈ రాత్రి మీకు చెప్పినది సత్యమని ఎంత మంది నమ్ముతున్నారు? అలాగైతే, పిల్లలారా మరియు అబ్రాహాము సంతానమా, దేవుడిని నమ్మండి!

131 ఇప్పుడు, నేను ఆమె ముఖము వైపు చూసి ఆమెతో ఏదో చెప్పుటకు ప్రయత్నిస్తున్నాను అన్నది, మీ మనసులో నుండి తీసివేయుట కొరకు, లేదా భావగ్రాహక శక్తి గురించి లేదా మీరు తెలుసుకోగోరిన దేనినైనా తెలుసుకొనుటకైయున్నది. భావగ్రాహక శక్తి గురించి తెలిసిన ఎవరికైనా అంతకంటే మెరుగైన అవగాహన ఉండవలసియున్నది. చూశారా? చూశారా? ఒక భావగ్రాహకుడు సువార్తను ప్రకటించడం మీరు ఎన్నడైనా చూశారా? ఒక సోదె చెప్పువాడు సువార్తను బోధిస్తూ, సూచక క్రియలను మరియు అద్భుతాలను చేస్తూ, యేసుక్రీస్తు ఒక్కటే రీతిగా ఉన్నాడని ప్రకటించుటను మీరు ఎన్నడైనా చూశారా? లేదు.

132 చూడండి, అది...అది కేవలం ప్రజల యొక్క ఆలోచనయైయున్నది. చూడండి, వారు గ్రుడ్డివారు. వారు గ్రుడ్డివారై యుందురని మీరు నమ్ముతారా? వారు అట్లుంటారని బైబిలు చెప్పినది. అది నిజమేనా? "మూర్ఖులు, గర్వాంధులు, దేవుని కంటే సుఖానుభవమును ఎక్కువగా ప్రేమించువారు, అతిద్వేషులు, అపవాదకులు, అజితేంద్రియులు, సజ్జనద్వేషులు, పైకి భక్తిగలవారివలె ఉండియు, దాని శక్తిని ఆశ్రయించనివారు."

133 పరిశుద్ధ మత్తయి సువార్త 24:24లో, అంత్య దినములలో, ఆ రెండు ఆత్మలు సాధ్యమైతే ఏర్పరచబడినవారిని సైతం మోసపరచులాగున ఉంటాయని, యేసు చెప్పలేదా? అయితే అది సాధ్యం కాదు. ఆదిలో వారు దేవుని యొక్క తలంపులలో ఉండియున్నారు, మరియు వారు దేవునిలో భాగమైయున్నారు.

134 ఇప్పుడు, అబ్రాహాము, ఇస్సాకు, మరియు యాకోబుల దేవా, ఈ రాత్రి నిన్ను గూర్చి నేను సత్యమునే చెప్పుచున్నానని తెలియబడును గాక. ప్రభువా, అది నీవే. నీవు మా దేహములను నీ మహిమ కొరకు వాడుకొనునట్లు నీ సేవకులు దీనముగా, వారి స్వంత తలంపులను దారిలోనుండి తొలగించుదురు గాక. దేవుని కుమారుడైన, యేసు నామమున. ఆమేన్.

135 ఒక వరము అనగా ఏమిటి? నీవు దేనినో తీసుకొని ముక్కలు చేసి మరియు మలిచేది కాదు. కాదు, కాదు. అది దేవుడు నిన్ను ఉపయోగించుకొనునట్లు దారిలోనుండి నిన్ను నీవు ఎలా తొలగించుకోవాలో తెలుసుకోవడమైయున్నది. ఒక వరము అనగా కేవలం నిన్ను నీవు తొలగించుకోవడమే, పిదప దేవుడు దానిని ఉపయోగించుకుంటాడు.

136 నా వెనుకనున్న స్త్రీ ఆమె స్వస్థత పొందకపోతే వెంటనే మరణిస్తుంది. నా వెనుకనున్న స్త్రీకి, ఈ మధ్యనే వేరొక మనుష్యుని చేత ప్రార్థన చేయబడినది. ఆమెకు క్యాన్సర్ ఉన్నది. ఆమె రొమ్ములో మరియు ఆమె ఊపిరితిత్తులలో కూడా ఆ క్యాన్సర్ ఉన్నది. మరియు ఈ మధ్యనే ఆమెకు ప్రార్థన చేయబడినది, మరియు ఆమె స్వస్థత పొందినదని విశ్వాసము ద్వారా అంగీకరించుటకు ఆమె ప్రయత్నిస్తున్నది. అది **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**! అమ్మా, అది నిజమేనా? [ఆ సహోదరి ఇట్లు చెప్పుచున్నది, "అవును, అది నిజము."—సంపా.] అది సత్యమైన యెడల, ప్రజల వైపు నీ చెయ్యిని ఊపు—ఊపు. అబ్రాహాము దేవుడు ఇంకను జీవించుచున్నాడు! మంచిది, వెళ్ళి నీవు ఏమి నమ్ముచున్నావో దానిని నమ్ము మరియు నీవు బాగవుతావు. ఆమేన్.

మీరు నమ్ముచున్నారా? మీరు ఇట్లంటారు, "జనసమూహములో ఉన్నవారి సంగతి ఏమిటి?"

137 ఇక్కడ కూర్చొనియున్న ఈ స్త్రీ...ఈ వరుస చివర, సరిగ్గా అక్కడున్న రెండవ స్త్రీ. నేను ఇటువైపు తిరిగినప్పుడు అక్కడే నేను ఒకటి చూసాను, ఆమె చెయ్యి చుట్టూ ఒక వస్తువు ఉన్నది, రక్తపోటు పెరుగుచున్నది. ఆమెకు అధిక రక్తపోటు ఉన్నది. అమ్మా, అది సరియేనా? నీ చెయ్యి పైకెత్తు. నీవు నమ్మినట్లయితే, నీ రక్తపోటు తగ్గుతుంది. అబ్రాహాము దేవుడు ఇంకను రంగం మీద ఉన్నాడు. ఆయన ఏమైయుండెనో సరిగ్గా అదేయైయున్నాడు, ఈ దినము కొరకైన దేవుని యొక్క వాక్యమైయున్నాడు!

138 నీవు ఎలా ఉన్నావు? ఇప్పుడు నీవు నమ్ముతున్నావా? దేవునియందు విశ్వాసముంచుము! ఒక చిన్న బిడ్డ వలె ఉన్నావు. యవ్వనస్తురాలా, దేవునికి నీ హృదయం తెలుసు, నాకు తెలియదు. సమస్య ఏమిటో దేవుడు నాకు బయలుపరచగలడని నీవు నమ్ముచున్నావా? నేను చెప్పినయెడల నీవు ఆయనను నమ్ముతావా? అది నీ కొరకు కాదు, అది వేరొకరి కొరకైయున్నది, అది నీ సహోదరుడు. మరియు అతడు చాలా తీవ్రమైన స్థితిలో ఉన్నాడు, మరియు ఇక్కడనుండి దక్షిణవైపున ఉన్న, తులారే పట్టణములో అతడు ఉన్నాడు. మరియు అతడు ఒక ఆసుపత్రిలో ఉన్నాడు, అతనికి లుకేమియా వ్యాధి వచ్చినది, మరియు అతడు చనిపోతాడని వైద్యులు వదిలివేశారు. ఇక అసలు ఎలాంటి ఆశలు లేవు. అది నిజము. నీవు నమ్ముచున్నావా? [ఆ సహోదరి ఇట్లు చెప్పుచున్నది, "అవును."—సంపా.] మంచిది. నీ చేతిలో ఏమి ఉన్నది? దానిని తీసుకొని మరియు దానిని అతని మీద ఉంచు. సందేహపడవద్దు, నమ్ముము. ఆమేన్.

139 మీరు నమ్ముచున్నారా? నేను ఆ స్త్రీని నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. అయితే దేవుడు ఇంకను దేవుడే! ఇప్పుడు, ఒక మానవుడు దానిని చేయగలడేమో నాకు చెప్పండి. దానిని చేయడానికి అది మానవుని యొక్క నిర్మాణములోనే లేదు. అది అంత్య దినములలో ఇక్కడ ఉండి మరియు సొదొమ దినములలో చేసినట్లే

(సరిగ్గా అబ్రాహాము సంతానము యెదుట) తనను తాను నిర్ధారించుకుంటాడని యేసు వాగ్దానము చేసిన అదే దేవుడైయున్నాడు.

140 ఇప్పుడు ఇక్కడ, ఆ స్త్రీ ఎవరో నాకు తెలియదు, మేము ఒకరికొకరము అపరిచితులము, జీవితంలో మేము కలుసుకోవడం ఇదే మొదటిసారి అని నేను అనుకొనుచున్నాను. నేను ఆయన సేవకుడనని నీవు నమ్ముచున్నావా? [ఆ సహోదరి ఇట్లు చెప్పుచున్నది, "అవును."—సంపా.] ఇది వాక్యమని నీవు నమ్ముచున్నావా? ["అవును."] మరియు ఈ వాక్యము ఇంకను, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను వివేచించునదిగా ఉన్నదని నీవు ఎరిగియున్నావు. అది నిజమేనా? ["అది నిజమే"] నీవు దానిని నమ్మగలిగినట్లైతే, వాక్యము, స్వస్థపరచునది కూడాయైయున్నది. నీవు నమ్ముచున్నావు. నీవు కూడా, ఒక అంధకారమైన ఛాయతో, కప్పబడియున్నావు. అది క్యాన్సరు. మరియు ఆ క్యాన్సర్ ఎక్కడ ఉన్నదో దేవుడు నాకు చెప్పగలడని నీవు నమ్ముచున్నావా? అది చిన్న ప్రేగులలో ఉన్నది, వైద్యుడు అట్లు చెప్పాడు. నీవు స్వస్థపరచబడతావని నీవు ఇప్పుడు నమ్ముతున్నావా? ["ఆమేన్."] వెళ్ళు, మరియు అస్సలు సందేహపడకు, మరియు దేవుడు నిన్ను బాగుచేస్తాడు. ఆమేన్.

141 ప్రతీ ఒక్కరూ, మీరు నమ్ముచున్నారా? సరిగ్గా ఆయన ఏమి చేస్తాడని వాగ్దానము చేసాడో అదే! దేవునియందు విశ్వాసముంచండి, సందేహపడకండి.

142 మనము ఒకరికొకరము అపరిచితులము. నీవు ఎవరవో నాకు తెలియదు. మనము అపరిచితులమైతే, జనులు దానిని తెలుసుకొనునట్లు, మనము చేతులు పట్టుకుందాము. నా జీవితములో ఈ స్త్రీని నేను ఎన్నడూ చూడలేదు.

143 అక్కడున్న మీరు నమ్ముచున్నారా? అది యేసుక్రీస్తే అని మీరు నమ్ముచున్నారా? అది ఏమిటి? అది ఆయన వాక్యము. ఈ ప్రజలు దానిని త్రోసివేసినప్పుడు, వారు ఒక మనుషుని త్రోసివేయుటలేదు, వారు వాక్యమును త్రోసివేయుచున్నారు. తిరిగి లోపలికి రాలేక, ఆ వెలుపల ఉన్నది వాక్యమే.

144 ఇప్పుడు, ఈ స్త్రీ నాకు ఒక అపరిచితురాలు. నా జీవితంలో నేను ఎన్నడూ ఆమెను చూడలేదు. దేవుడు స్వస్థపరచువాడు. అది స్వస్థత నిమిత్తము కాకపోవచ్చును, అది వేరొకదాని కొరకైయుండవచ్చును, అయితే నీ సమస్య ఏమిటో దేవుడు నాకు వివరిస్తే, నీవు నన్ను నమ్ముతావా? మొదటిగా నీవు ప్రార్థన కోరినది, దేనికొరకనగా, నీకు ఒక చెవి వినపడదు. నీ చెవులలో ఒకదాని నుండి, నీవు వినలేవు. అది సరియే. అది నిజము. మరియు పిదప నీకొక అలవాటు ఉన్నది, మరియు నీవు ఆ అలవాటును వదిలించుకోవాలని అనుకుంటున్నావు, అది సిగరెట్లు త్రాగుటయైయున్నది. ఇప్పుడు మంచిగా ఉన్న నీ చెవిలో, సరి, మంచిగా ఉన్న నీ చెవిలో నీ వ్రేలు పెట్టుకొనుము. మంచిది. ఇప్పుడు దేవునియందు నమ్మికయుంచి మరియు నీ దారిన వెళ్ళుము, మరియు...నీవు నమ్మినట్లైతే నీవు ఇకపై సిగరెట్లు కూడా త్రాగవు. వెళ్ళుము, మరియు ప్రభువు నిన్ను దీవించును.

ఏమి జరిగినదో చూడండి. ఆయన వాస్తవము కాదా?

145 నీవు ఎవరో నాకు తెలియదు, మనము ఒకరికొకరం అపరిచితులము. నా జీవితములో నేను నిన్ను ఎన్నడూ చూడలేదు, కానీ దేవుడు నిన్ను

ఎరిగియున్నాడు. దేవుడు నీ గురించి నాకు ఏదైనా చెప్పగలిగిన యెడల, నీవు నమ్ముతావా?

146 జనసమూహమంతా నమ్ముతారా? ఆ స్త్రీ అక్కడున్న ఎవరికైనా తెలుసా? జనసమూహములో ఉన్న ఎవరికైనా ఆ స్త్రీ తెలుసా? సరి, ఇది సత్యమో కాదో మీకు తెలుసు. ఇదే దానిని స్థిరపరచవలసియున్నది. ఇది సత్యమును చెప్పవలసియున్నది.

147 ఇప్పుడు కేవలం గతకొద్ది నిమిషాలలో ఏమి జరిగినదో మీరు చూశారు. చూశారా? అది కేవలం...నేను తూలుచున్నాను. చూశారా? అది కేవలం, ప్రతీది నాకు అంధకారముగా అగుచున్నది. చూడండి, అది వివేచనయైయున్నది. చూడండి, అది పరిశుద్ధాత్మయైయున్నది. అది నేను కాదు. అది ఈ దినమునకు వాగ్దానము చేయబడిన వాక్యమైయున్నది. అది అపొస్తలుల దినములు మొదలుకొని ఎన్నడూ లేదు, అది ఎన్నడూ లేదు. కానీ ఇట్లు చెప్పబడినది, "సరిగ్గా మనుష్యకుమారుని యొక్క రాకడకు ముందు. లోతు దినములలో జరిగినట్లు, మనుష్యకుమారుని రాకడలో జరుగును." అవిశ్వాసులు దానిని నమ్మరు. వారు దానిని నమ్ముతారని ఆశించబడలేదు. అయితే విశ్వాసులు దానిని నమ్ముతారు!

148 ఇప్పుడు, పరిశుద్ధాత్మ దీనిని బయలుపరచినట్లైతే, మీ హృదయపూర్వకంగా ఎంత మంది నమ్ముతారో, మీ చెయ్యి పైకెత్తండి?

149 నీకు కొంత హాని జరిగినది. నీకు ఒక కారు ప్రమాదము జరిగినది, దాని వలన నీ మెడలో వెన్నుపూస సంబంధమైనవి వదులైనవి. నీ మూత్ర పిండము కూడా ఒకటి దెబ్బతిన్నది. అది సరియే, కాదా? [ఆ సహోదరి ఇట్లు చెప్పుచున్నది, "అవును, అయ్యా."—సంపా.] నీవు నమ్ముచున్నావా? ["అవును, అయ్యా."] నీవు బాగవుతావు. ప్రభువుని స్తుతించుము.

150 మూత్ర పిండాల సమస్యను దేవుడు స్వస్థపరుస్తాడు అని నీవు నమ్ముచున్నావా? అలాగైతే వెళ్ళి మరియు నీ స్వస్థతను స్వీకరించుము.

151 అమ్మా, రమ్ము. ఇటు వైపు చూడు. దేవుడు గుండె జబ్బును స్వస్థపరుస్తాడని నీవు నమ్ముచున్నావా? సరి, నీ మార్గమున వెళ్ళుచు మరియు నమ్మికయుంచుము, మరియు నీ గుండె బాగవుతుంది.

152 ఇక్కడకు రండి. దేవుడు నీ వెన్నుపూసను స్వస్థపరచి నిన్ను బాగుచేస్తాడని, నీవు నమ్ముచున్నావా? అలాగైతే నమ్మకముతో వెళ్ళుము.

కేవలం దేవుని నమ్ముము, నీవు చేయవలసినదంతా అదే!

153 అమ్మా, రమ్ము. దేవుడు కడుపు జబ్బును స్వస్థపరుస్తాడని నీవు నమ్ముతున్నావా? వెళ్ళి, నీ భోజనమును తినుము, నీ హృదయపూర్వకంగా నమ్ముము.

154 రండి. దేవుడు కీళ్ళ జబ్బును స్వస్థపరుస్తాడని నీవు నమ్ముచున్నావా? అలాగైతే వెళ్ళు, నమ్ము, మరియు...మరియు దేవుడు నిన్ను బాగుచేస్తాడు.

155 మంచిది, రండి. నీ హృదయమంతటితో నీవు నమ్ముచున్నావా? నీవు నమ్ముచున్నావా? మరలా, కీళ్ళ జబ్బు. దేవుడు నిన్ను బాగుచేయగలడని నీవు నమ్ముతున్నావా? వెళ్ళు, దానిని నమ్ము, ఇట్లు చెప్పు, "ప్రభువా, నీకు కృతజ్ఞతలు."

అక్కడ బయట ఎంతమంది నమ్ముచున్నారు? మీరు నమ్ముచున్నారా?

156 ఎర్రని దుస్తులు ధరించుకొని ఇక్కడ కూర్చొనియున్న ఈ స్త్రీ, సరిగ్గా ఇక్కడ తన చెయ్యి పైకెత్తియున్నది, అధిక రక్తపోటుతో బాధపడుచున్నది. దేవుడు నిన్ను బాగుచేయగలడని నీవు నమ్ముచున్నావా? నమ్ముచున్నావా? సరే. అక్కడ నీ ప్రక్కనున్న ఆమెపై నీ చేతులు ఉంచి, మరియు ఆమె స్వరము బాగవుతుందని ఆమెతో చెప్పుము. ఆమేన్.

అక్కడే అది ఉన్నది. ఆమేన్. నీవు నమ్ముచున్నావా? విశ్వాసము ఉంచుము!

157 రక్తము ప్రవిస్తున్న ఒక వ్యక్తి, ఇక్కడ కూర్చొనియున్నాడు. అయ్యా, సరిగ్గా ఇక్కడ కూర్చొనియున్న నీవు, నమ్ముచున్నావా? అవును, నీకు రక్త సంబంధమైన జబ్బున్నది. అది నయమౌతుందని నీవు నమ్ముచున్నావా?

158 నీ ప్రక్కన ఉన్న స్త్రీ కూడా రక్తస్రావమును కలిగియున్నది, మరియు ఆమెకు వెన్నుపూస సమస్య కూడా ఉన్నది. దేవుడు నిన్ను స్వస్థపరుస్తాడని నీవు నమ్ముచున్నావా? నీవు నమ్ముచున్నవా? నీ చెయ్యి పైకెత్తి మరియు దానిని అంగీకరించుము. నమ్ముము.

159 నీ ప్రక్కన ఉన్న ఈ స్త్రీ తన కాళ్ళలోను మరియు తొంటిలోను సమస్య కలిగియున్నది. అమ్మా, అది నిజమేనని నీవు నమ్ముచున్నావా? నీవు స్వస్థపరచబడతావని నీవు నమ్ముచున్నావా? మంచిది, నీ చెయ్యి పైకెత్తి, ఇట్లు చెప్పుము, “నేను దానిని అంగీకరిస్తున్నాను.”

160 సరి, ఆమె ప్రక్కనున్న స్త్రీకి అంటువ్యాధి ఉన్నది. కళ్ళద్దాలు పెట్టుకొనియున్న యౌవనస్థురాలా, దేవుడు ఆ అంటువ్యాధిని స్వస్థపరుస్తాడని నీవు నమ్ముచున్నావా? నీ చెయ్యి పైకెత్తి, “నేను దానిని స్వీకరిస్తున్నాను,” అని చెప్పుము. మంచిది, దానిని నమ్ముము.

161 ఆమె ప్రక్కనున్న స్త్రీకి మూత్రపిండాల జబ్బు ఉన్నది. అమ్మా, ఆ మూత్రపిండాల జబ్బు నుండి దేవుడు నిన్ను స్వస్థపరుస్తాడని నీవు నమ్ముచున్నావా? సరే, నీ చెయ్యి పైకెత్తి, దానిని స్వీకరించుము.

162 ఆమె ప్రక్కనున్న చిన్న అమ్మాయికి గొంతు జబ్బు ఉన్నది. దేవుడు ఆ థైరాయిడ్ ను స్వస్థపరుస్తాడని నీవు నమ్ముచున్నావా? నీ చెయ్యి పైకెత్తు, దానిని స్వీకరించుము.

163 ఎంతమంది మీ హృదయపూర్వకంగా నమ్ముతున్నారు? అలాగైతే లేచి నిలబడి మరియు దానిని అంగీకరించండి. అబ్రాహాము, ఇస్సాకు, యాకోబుల దేవుని యొక్క సన్నిధిలో లేచి నిలబడండి.

164 ప్రభువైన యేసుక్రీస్తు నామములో, పరిశుద్ధాత్మ ఇప్పుడు ఈ భవనములో కుమ్మరించబడి మరియు దైవిక సన్నిధిలో ప్రతి ఒక్కరిని స్వస్థపరుచునుగాక!

**దేవుడే తన స్వంత అనువాదకుడు** TEL64-0205

(God Is His Own Interpreter)

ఈ వర్తమానము సహోదరుడు విల్లియం మారియన్ బ్రెన్‌హాం గారి ద్వారా మొట్టమొదటగా ఆంగ్ల భాషలో, 1964, ఫిబ్రవరి 5, బుధవారము సాయకాలమున, అమెరికా దేశం, క్యాలిఫోర్నియా, బేకర్స్ ఫీల్డులోని, కెర్న్ కౌంటీ ఫెయిర్ గ్రౌండ్స్ నందు ప్రసంగించబడినది, మరియు ఇది అయస్కాంతపు టేపు రికార్డింగ్ నుండి తీయబడి, ఆంగ్ల భాషలోకి ఉన్నది ఉన్నట్లుగానే ముద్రించబడినది. ఈ యొక్క తెలుగు తర్జుమా అనేది వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి ద్వారా ముద్రించబడి, పంచిపెట్టబడుచున్నది.

TELUGU

©2023 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

## కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హోం ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:



VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org